జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శుక్రవారం 11,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 13

## జిల్లా కలెక్టర్ ను కలిసిన టియుడబ్ల్యూజేఐజేయు నూతన కార్యవర్గం



**నర్సంపేట,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):** తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ) వరంగల్ జిల్లా కమిటి నూతన కార్యవర్గం ఎన్నిక కాగా గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను కలెక్టర్ కార్యాలయంలో నూతన కార్యవర్గం పూల బొకేతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పట్ల ఇలాంటి సమస్యలున్న వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు పిన్న శివకుమార్, జిల్లా కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ,ఉపాధ్యక్షులు జన్ను స్వామి, మహాదేవుని జగదీశ్వర్, వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీ చింతనూరి రాజు, కార్యవర్గ సభ్యులు కందుల శ్రీనివాస్ గౌడ్,శీలం రమేష్, చాంద్ పాషా, కంచర్ల కుమార్, బాబర్, అక్రమ్,అమీర్, హుస్సేన్ పాషా, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఢిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు..

**-రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే. -మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**





హన్మకొండ /ఆత్మకూరు, ఏప్రిల్ 10. ప్రజా జ్యోతి.
ఢిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని, రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ నెల హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సందర్భంగా గురువారం ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలోని జి.ఆర్.ఎస్ గార్డెన్స్ లో ఆత్మకూరు, దామెర మండలాల బిఆర్ఎస్ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజతోత్సవ మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ 25 ఏళ్ల రజతోత్సవ గులాబీ పండుగకు లక్షలాది జనం తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న ప్రతి గ్రామంలో ఒక పండుగలా జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి సభకు తరలిరావాలని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనిడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ అండగా ఉంటుందన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపైన ఉందన్నారు. రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి పార్టీకి మోసం చేసి పార్టీ మారినవారిని ఎట్టిపరిస్థితుల్లో తీసుకునేది లేదు. ఇప్పుడున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహించాలి. భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి పారదర్శకంగా ప్రజలకు అందచేసిన ఘనత కేసీఆర్ , కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెస్తే నేడు కాంగ్రెస్ నాయకులు అనుభవిస్తున్న పదవులు కేసీఆర్ వల్ల వచ్చినవి కాదా.. కేసీఆర్, కేటీఆర్ ల సహకారంతో దేశానికే తలమానికంగా నిలిచిన కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమను స్థాపించుకున్నాం. నేడు అందులో పనిచేస్తున్న పేద కార్మికులను తొలగించి కాంగ్రెస్ కార్యకర్తలకు పెడుతున్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్ల రాష్ట్ర ప్రజలు,రైతులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ పతనం ఖాయం. ఆ సభ పేరు వింటేనే ఇతర పార్టీలకు వణుకు పడుతున్నది. అందుకే అధికారంలో ఉన్న కాంగ్రెస్ మీటింగ్ జరగనివ్వద్దని కుట్రలు చేస్తున్నది. ఎవరెన్ని కుట్రలు చేసిన సభ నిర్వహణను ఆపలేరు. తెలంగాణ దళం.. తెలంగాణ గళం.. తెలంగాణ బలం.. బలగం బిఆర్ఎస్ పార్టీ ఒక్కటే. అందుకే రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, దామెర మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా విజయవంతానికి సమన్వయం తో పనిచేయండి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద - జాబ్ మేళా ఏర్పాట్లను బల్దియా కమిషనర్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలన.**

## అధికారులు వాలంటీర్స్ తో ఏర్పాట్ల పై దిశా నిర్దేశం.



**వరంగల్ తూర్పు ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
జాబ్ మేళా విజయవంతానికి వివిధ విభాగాలు సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అభిప్రాయపడ్డారు. నేడు శుక్రవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ పరిధి లోని ఏం కే నాయుడు కన్వెన్షన్ హాల్ వరంగల్ లో నిర్వహించనున్న జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్తాయి లో పర్యటించి జాబ్ మేళా ను విజయవంతం చేయడం పై వివిధ విభాగాల ఉన్నతాధికారు లు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు వాలంటీర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతిష్టాత్మకంగా టాస్క్ వారి సౌజన్యంతో సుమారు 65 మల్టీ నేషనల్ కంపెనీలను భాగస్వాములను చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు సుమారు 10 వేల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం బల్దియా సమన్వయంతో పనిచేసి జాబ్ మేళాను విజయవంతం చేయాల్సి ఉందని ఇందుకోసం ఫైర్ సేఫ్టీ కి, ఫస్ట్ ఎయిడ్, ఫుడ్ స్టాల్ ఏర్పాట్లతో పాటు మాతృమూర్తుల సౌకర్యార్థం ఫీడింగ్ రూము తో పాటు వయోవృద్ధులకు విశ్రాంతి కోసం ఏర్పాట్లు చేయాలని, బ్యాంక్ లింకేజీ రాజీవ్ యువ వికాసం సంబంధిత కేంద్రం ఐ సి డి ఎస్ వారికి సంబంధించిన ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. జాబ్ మేళా లో పాల్గొనే అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలుగా గ్రౌండ్ ఫ్లోర్ లో 20 హెల్ప్ డెస్కు స్టాళ్లను అలాగే రెండవ అంతస్తులో 30 హెల్ప్ డెస్క్ స్టాళ్లను ఏర్పాటు చేసి వివిధ జాబ్ లకు మెడికల్ ఐటి ఫార్మా అగ్రి ఇంజనీరింగ్ (ట్రేడ్స్) చెందిన అభ్యర్థుల కోసం వాలంటీర్స్ ద్వారా అవగాహన కలిగించి సంబంధిత డిపార్ట్మెంట్ కు చేరుకునేలా గైడ్ చేయాలని అన్నారు. డ్యూటీ నిర్వహించేవారికి, వాలంటీర్లకు, జాబ్ మేళా లకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రత్యేక పాస్ లు అందించాలని బందోబస్తు, పార్కింగ్ తో పాటు విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడడం, టాస్క్(తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) కు చెందిన 15 మంది హెచ్ ఆర్ లు వచ్చే అవకాశం ఉన్నందున వారికి సరైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ జీ డబ్ల్యూ ఏం సి కి చెందిన ఉన్నతాధికారులు మిగతా విభాగాలను సమన్వయం చేసుకొంటూ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాలని ఆహారపు ఏర్పాట్లు మంచి నీటి వసతి నీడ ఉండేలా ఏర్పాట్ల ను పర్యవేక్షించి...

వివరాలు 2లో..

## జాబ్ మేళా విజయవంతానికి సమన్వయంతో పనిచేయండి



జాబ్ మేళా ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖమంత్రుల ప్రత్యేక అధికారి శ్రీరాములు శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం నోడల్ అధికారి రామ్ రెడ్డి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఎల్డిఎం రాజు వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లేదేళ్ల నరసయ్య కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఆర్



రాయపర్తి ,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి): రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధితుని కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండలం సన్నూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబనికి చెందిన ల్యాదేళ్ల నర్సయ్య పాము కాటుకు గురై హన్మకొండ దుర్గం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సందర్భంగా వారి కుటుంబ సభ్యుల వినతి మేరకు, ఈ రోజు హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి, డిశ్చార్జ్ బిల్లు లో అమౌంట్ తగ్గించి, తక్షణమే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,కుటుంబ సభ్యులు బాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాజ్యాంగంపై చేస్తున్న పరోక్షదాడికి కాంగ్రెస్ నిరసన



వెంకటాపురం,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండలం బిసి మర్రిగూడెం గ్రామ పంచా యితీ పరిధిలోని నేలారిపేట గ్రామంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పిలుపుమేరకు జై బాపు,జై భీం,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గాంధీ,అంబేద్కర్,భారత రాజ్యాంగం ఫ్లెక్సీ ఫోటోలను ప్రదర్శిస్తూ భారత రాజ్యాంగం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.చిత్తశుద్ధితో, అంకితభావంతో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ..ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుడు రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజ్యాంగంపై పరోక్ష దాడి చేస్తూ మైనారిటీ వర్గాలైన ముస్లిం,క్రిష్టియన్ లను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చే ప్రయత్నం చేసే మోడీ పాలనకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని అన్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,బి-బ్లాక్ అద్యక్షులు చిడెం సాంబశివరావు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాధనపల్లి శ్రీను,నాయకులు శ్రీరాముల రమేష్,పిల్లారిసెట్టి మురళి,మంచాల భూషణం, రమణయ్య,మోహన్,నేలారుపేట మహిళా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరంలాంటివి..

### – పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





ఆత్మకూరు, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి): కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరంలాంటివని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన చెక్కుల పంపిణి కార్యక్రమం చేపట్టారు. 44 మంది లబ్ధి దారులకు 44 లక్షల 5104 విలువ గల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు మరియు 47 మంది లబ్ధిదారులకు 12 లక్షల 44500 వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచామని అన్నారు. పార్టీలకు అ-తీతంగా ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తున్నామని, పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ పని చేస్తోందని, ఇది పేదల ప్రభుత్వమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీరం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్, నాయకులు పరికిరాల వాసు, బోరిగం స్వామి, కక్కెర్ల రాజు, రేవూరి జయపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు భయ్య రాజు, కంచ రవి కుమార్, ధర్మేందర్, ఉడుత రాజేందర్, తనుగుల సందీప్, బూర రాజేందర్, ఉడుత మహేందర్, మొహమ్మద్ బాబూమియా, మొహమ్మద్ ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఈరోజు ఘనంగా గంట రవికుమార్ జన్మదిన వేడుకలు



వరంగల్ తూర్పు ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారి జన్మదినం సందర్భంగా యువసేన ఆధ్వర్యంలో గంట రవికుమార్ ఫౌండేషన్ ప్రారంభించడం జరిగింది. ఈ ఫౌండేషన్ ద్వారా శివనగర్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మన ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయగా సుమారు 100 మంది అభిమానులు, కార్యకర్తలు, యువత రక్తదానం చేసారు.అలాగే రంగశాయిపేట గవిచర్ల క్రాస్ వద్ద గంట రవికుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాన్ని గంట రవికుమార్ ప్రారంభించారు. అదేవిదంగా నగరంలోని ప్రధాన కూడళ్లలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం పలు చలివేంద్రాలను ఏర్పాట్లు చేయడం జరిగింది.అలాగే ఈ ఫౌండేషన్ ద్వారా ఏదైతే పేద, మధ్యతరగతి వర్గాలలో వున్నా విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్స్ ఏర్పాటు చేయడం.పర్యావరణన్ని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు ఒక మంచి వాతావరణాన్ని కాపాడాలనే నినాదంతో ముందుకు కార్యక్రమాలు అదేవిధంగా ఈరోజు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో యువత డిగ్రీలు కంప్లీట్ చేసిన విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా స్కిల్ ట్రైనింగ్ ఇప్పించడంతో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. వృద్ధులకు మరియు పేదవారికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, పేద ప్రజలకు చట్టలపై అవగాహనలేక ఇబ్బంది పడుతున్న వారికి ఈ ఫౌండేషన్ ద్వారా పేదవారి తరుపున న్యాయపోరాటం చేయడం జరుగుతుంది. అలాగే రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లీచడం కోసం వారు వారి భూమిలో ఏ ఏ పంటలను వేస్తె ఆర్థికంగా లాభాలు తెస్తాయనే విషయాలపై శిక్షణ తరగతులు కూడా నిర్వహించడం జరుగుతుంది.భవిష్యత్తులో ఈ సమాజానికి అవసరమయ్యే కార్యక్రమాలు ఫౌండేషన్ సభ్యులు చేయాలని, చేస్తారని నేను కూడా ఆ ఫౌండేషన్ లో ఒక సభ్యునిగా ఉన్నందుకు గర్విస్తూ పేదవారికి ఎక్కడ ఏ సమస్య వచ్చిన పరిష్కారం కోసం ఈ ఫౌండేషన్ పనిచేస్తుందని అదేవిదంగా ఎవరికైనా సమస్య ఉందని తెలిస్తే గంట రవికుమార్ ఫౌండేషన్ వారికి తెలియజేయాలని కోరారు.అత్యంత ప్రభావవంతమైన యువ నాయకుడిగా రవికుమార్ వరంగల్ ప్రజల హృదయాల్లో స్థానాన్ని సంపాదించారని, కొన్నివేల మందికి నైపుణ్య శిక్షణను అందించిన విద్యావేత్తగా, అత్యున్నత ప్రమాణాలతో విద్యను బోదించే పాఠశాల నిర్వాహకునిగా రవికుమార్ గారు ఈ వరంగల్ ప్రజలకు సుపరిచయమే, వరంగల్ ఆధ్యాత్మిక రంగానికి వారు అందించే చేయూత మరియు నిర్వహించే కార్యక్రమాలు ఈ జిల్లా ప్రజల మనసులో సుస్థిర స్థానాన్ని సంపాదించాయి. మరియు చాలామందిని తట్టిలేపాయి, అప్పుడే ఎదుగుతున్న ఈ తెలుగు రాష్టాలలోని విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు కంప్యూటర్ రంగంలో విద్యను, శిక్షణను, నైపుణ్యం ను అందించిన సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ ను వారు నిర్వహించడం మన వరంగల్ ప్రజలకు గర్వకారణం, సత్యం కంప్యూటర్ ఒక సంస్థ గానే కాకుండా ఒక బ్రాండ్ గా సుమారు ఎనిమిది రాష్టాలలో విస్తరించడం వెనుక రవికుమార్ శ్రమ, కృషి ప్రతీ ఒక్కరు అభినందిచదగినది, తరువాత వారు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతలకు ఆకర్షితులై బీజేపీ లో చేరడం జరిగింది, నరేంద్ర మోడీ వీరాభిమానిగా పార్టీ ఎదుగుదలకోసం నిరంతరం శ్రమించి పార్టీ రాష్ట్ర నాయకత్వం చే శభాష్ అనిపించుకొని జిల్లా అధ్యక్షులుగా నియమించబడ్డారు, వరంగల్ ను పట్టి పీడిస్తున్న ప్రతీ సమస్యపైన పోరాటం చేస్తున్నారు, వరంగల్ ప్రజల ఆత్మగౌరవ పోరాటం అనే పేరు మీద రవికుమార్ గారు చేస్తున్న ఉద్యమాలు వరంగల్ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి,వరంగల్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే రవికుమార్ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని పొందుతున్నారు,వరంగల్ బస్టాండ్ నిర్మాణం పై, ఎంజీఎం సమస్యలపై, వరంగల్ నగరం లో పెరుగుతున్న మతోన్మాద తీవ్రవాదం పై వారు చేస్తున్న వరుస ఉద్యమాలు వరంగల్ ప్రజలల్లో అత్యంత చైతన్యాన్ని కలిగిస్తున్నాయి, ఇటువంటి భావాలు, పోరాట పటిమ ఉన్న యువ నాయకుడు ఈ జిల్లా కు దొరకడం మా అదృష్టం అని ఈ సందర్బంగా జిల్లా ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున శ్రీ గంట రవికుమార్ జన్మదిన ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి



**చెన్నారావుపేట ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
చెన్నారావుపేట మండలం ఝల్లి గ్రామం బోడతండా కి చెందిన బోడ మోహన్ అనారోగ్యానికి గురై ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందారు. ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 40వేల రూపాయల చెక్కుని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్,చిలుపూరి వీరాస్వామి,జరుపుల ప్రవీణ్,జక్క రవి,అంబాల రంజిత్ కూమార్,బోడ కిషన్,జరుపుల సక్రు, బండి అశోక్, రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు ను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ - మెరుగు రమేష్**

**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ, ఎస్సై**



**ఐనవోలు ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పంతిని గ్రామంలో గతం లో ఆర్ అండ్ బి రోడ్డుగా ఉన్న బాటను ఆక్రమించి రోడ్డుకు అడ్డంగా మట్టి పోయించి పంట పొలాలు చెల్కల కాడికి పోకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పంతిని గ్రామస్తులు, పక్కన నూతనంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్న మెరుగు రమేష్ ఆరోపించారు. గత 20 రోజుల క్రితం ఫంక్షన్ హాల్ నూతన నిర్మాణ పనులు జరుగుతున్న క్రమంలో పంతిని గ్రామానికి చెందిన ఓ భూస్వామి అక్కడ పనిచేస్తున్న కూలీలను మేస్త్రీలను అక్కడున్న వాచ్మెన్ ను అతని భార్యను బెదిరిస్తూ అక్కడున్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని మెరుగు రమేష్ ఆరోపించారు. గతంలో ఇట్టి విషయమై సమాచారం కోసం వెళ్లిన పాత్రికేయులపై దాడి చేసి, వారి వాహనాలను ధ్వంసం చేశారని తెలిపారు. ఈ విషయంపై మెరుగు రమేష్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా విచారణ చేసిన స్థానిక పోలీసులు దౌర్జన్యం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్టు అయినవోలు పోలీసులు తెలిపారు. ఇందులోభాగంగానే గురువారం పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్, ఐనవోలు ఎస్సై సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులను విచారణ చేశారు. విచారణ దోషులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకుంటామని చట్టాన్ని అతిక్రమిస్తే ఎవరైనా కఠినంగా శిక్షిస్తామని అన్నారు.

## ఘనంగా సంఘమిత్ర కళాశాల కరస్పాండెంట్ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
భూపాలపల్లి పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ సంఘమిత్ర డిగ్రీ కళాశాల అధినేత, ఎంతోమందికి ఉత్తమ విద్యాదానం చేస్తూన్న, సంఘమిత్ర కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ యొక్క జన్మదిన వేడుకలు కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యాపకులు అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల శ్రేయోభిలాషులు రమేష్ సురేష్ అధ్యాపకులు రాజశేఖర్, రాజేష్, భూపాల్ రెడ్డి, నరేష్, రాజు, శేఖర్ ప్రవీణ్,ఆనంద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు రెండు నెలల నుండి కూలి వేతనాలు కరువయ్యాయి

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి**



**చెన్నారావుపేటఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
చెన్నారావుపేట మండలం పాపాయిపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడడం జరిగింది అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు గత రెండు నెలల నుండి కూలీ డబ్బులు రావడం లేదని ,చట్టం ప్రకారం వారం రోజులకు ఒకసారి డబ్బులు రావాలి చట్ట విరుద్ధంగా పనులు చేయిస్తున్నారని వారు మండిపడ్డారు, కూలీలు పనిచేసే ప్రాంతంలో. సరైన సౌకర్యాలు వాటర్ , టెంటు, మెడికల్ కిట్లు, లాంటి సౌకర్యాలు లేక కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు .ఉపాధి హామీ చట్టాన్ని ముందు పెట్టి భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని భూమిలేని నిరుపేదలను అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు , ప్రభుత్వం ఉపాధి హామీతో సంబంధం లేకుండా భూమిలేని పేదలను గుర్తించి 12వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు , ప్రభుత్వం ఆర్భాటంగా చేసిన హామీలు అమలు చేయడం లేదని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు ,ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు .మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను అక్కడ సౌకర్యాలు ఉన్నాయా లేవా అనేది అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు . ఏరియా కమిటీ సభ్యులు జనార్దన్ రెడ్డి , యాదమ్మ, విజయ బాబు, సరూప విజయ యాకాంబరం , కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టం క్షేత్రస్థాయిలో పరిశీలన



**నర్సంపేట,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
నర్సంపేట డివిజన్లో వీచిన ఈదురు గాలులకు,వర్షానికి పంటలు నష్టపోయిన క్షేత్రాలలో, క్షేత్రస్థాయి అధికారులు పర్యటించి ప్రాథమిక పంట నష్ట అంచనా నివేదిక జిల్లా అధికారులకు నివేదించడం జరిగింది. నల్లబెల్లి మండలంలో వరి 10 ఎకరాల్లో, మొక్కజొన్న 70 ఎకరాల్లో, ఖానాపూర్ మండలంలో వరి 140 ఎకరాల్లో, మొక్కజొన్న 22 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్టుగా ప్రాథమిక సర్వే లో పేర్కొనడం జరిగింది. ఇదే విషయమై,ఈరోజు ఖానాపూర్, నల్లబెల్లి మండల వ్యవసాయ అధికారులు,తాసిల్దార్ ల ద్వారా విచారణ చేయగా, నర్సంపేట డివిజన్ పరిధిలో వరి 150 ఎకరాల్లో మొక్కజొన్న 92 ఎకరాల్లో ప్రాథమికంగా పంటలకు నష్టం వాటిల్లినట్లుగా నిర్ధారించుకోవడం జరిగింది. ఇట్టి విషయమై, శాసనసభ్యులు, నర్సంపేట నియోజకవర్గం,దొంతి మాధవ రెడ్డి,పంట నష్టం నివేదికను పూర్తిస్థాయిలో అంచనావేసి రైతులకు సరైన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగింది.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**-ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన.**

**-ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**-97 లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

**గార్ల,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సును కాంక్షించి అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మండల పరిధిలో కాంగ్రెస్ శ్రేణులతో సమన్వయంతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనుకయ్య శ్రీకారం చుట్టి శంకుస్థాపన చేశారు. గురువారం మండల పరిధిలో బిఆర్ఎన్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన. స్థానిక పట్టణ కేంద్రం అంబేద్కర్ నగర్ ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన రూ,35 లక్షల వ్యయంతో కూడిన సైడ్ డ్రైనేజీ పనులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో ఏర్పాటుచేసిన సమావేశంలో 97 లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు మాజీ జెడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి, డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ వెంకట్ లాల్, నాగరాజు,మండ రాము గౌడ్ లతో పాటుగా ఆయన పంపిణీ చేశారు. తదుపరిజి ఆ తరువాత సత్యనారాయణపురం రోడ్ లో గల తిరుపతమ్మ తల్లి ఆలయ పరిధి పరిసరాల్లో యాసంగి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు,తదుపరి ముల్కనూర్ గ్రామపంచాయతీలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన రూ,35 లక్షల వ్యయంతో కూడిన సైడ్ డ్రయిన్స్, సీసీ రోడ్లకు కాంగ్రెస్ శ్రేణులతో పాటుగా ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ హరిప్రసాద్ ఎమ్మార్వో, ఎంపీడీవోమంగమ్మ హౌసింగ్ పీడీ రాజయ్య, సీఐ రవికుమార్, ఎం ఏ ఓ రామారావు, ఎంఈఓ వీరభద్రరావు ఎస్సై ఎస్ కే రియాజ్ పాషా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాగరాజు, భూక్య నాగేశ్వరరావు, రామ్ సింగ్ నాయక్,సిహెచ్ కోటేష్ ,వెంకట్ ,హరి,రవి,రమేష్ ,మోతిలాల్ అశోక్, సుందర్, చిలక బాబు, కట్ట శ్రీను,గులగట్టు లెనిన్, షేక్ యాకూబ్ పాషా బన్సీలాల్, హాథిరాం, శ్రీను ( కరెంట్) ఎం వెంకయ్య ,ఐ వెంకటరెడ్డి, పి కిషన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి

స్టేషన్ ఘనపూర్, నియోజకవర్గ




**రిపోర్టర్ఏప్రిల్ , 10 (ప్రజాజ్యోతి):**
పెంచిన పెట్రోల్, డీజిల్, ధరలు గృహ వనరులకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్ చేశారు. చిల్పూర్ మండలం లోని కృష్ణాజిగూడెం గ్రామంలో పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని గురువారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్యాస్ ధర పెరగడం వలన నిత్యవసర సరుకుల ధరలు అన్ని పెరుగుతాయని దీనివలన సాధారణ ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సరుకుల వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు. సామాన్య పేద మధ్య తరగతి వారు గ్యాస్ ధర చూస్తే కట్టెల పొయ్యి మేలు అనేటువంటి పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తూ వినియోగదారులపై భారం మోపుతోందన్నారు. పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని లేని యెడల ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాదం శ్రీనివాస్. సాదం పరమేష్. ముడిక బీమయ్య. సాదం రాజు. పోలు శ్రీనివాస్. నారబోయన బిక్షపతి పాల్గొన్నారు.

# చౌక ధరల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**భూపాలపల్లి బ్యూరోఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం రోజున కాటారం మండలం, కొత్తపల్లి చౌకదరల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసి లబ్ధిదారులతో ముకాముఖీ అ-య్యారు. కలెక్టర్ తాడే మాధవరెడ్డి, అసంపల్లి దుర్గమ్మ లబ్ధిదారులను ఎన్ని కేజీలు సన్న బియ్యం ఇస్తున్నారు అడిగి తెలుసు ముకున్నారు. తాడే మాధవరెడ్డి నలుగురు కుటుంబ సభ్యులం ఉన్నామని, అందువల్ల తనకు 24 కేజీలు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కొక్కరికి 6 కేజీలు చొప్పున సన్నబియ్యం ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో అన్ని చౌక దుకాణాలకు సన్న బియ్యం స్టాకు చేరిందని లబ్ధిదారులు సన్నబియ్యం తీసుకోవాలని సూచించారు. బియ్యం తూకా వేసి లబ్ధిదారులకు అంద చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్నబియ్యం అందాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బయో మెట్రిక్ ద్వారా బియ్యం సరఫరా వివరాలు నమోదు పరికరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో



అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, డిటి రామ్మోహన్, రేషన్ దుకాణ డీలరు బారిపాషా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి

**కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయక**
**" కార్యదర్శులుగా నియమించాలి,**
**సిఐటియు చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్**

**చెన్నారావుపేట ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):** చేన్నరావుపేట మండలం లో స్థానిక ఎంపీడీవో కి గ్రామపంచాయతీ సిబ్బంది పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం సిఐటియు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) చెన్నారావుపేట మండలం కన్వీనర్ జన్ను రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది యొక్క సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి, వేతనాలకు బడ్జెట్ కేటాయించాలి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి అన్నారు పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలి అన్నారు,



జీవో నెంబర్ 51 ని సవరించాలి మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని రద్దు చేయాలి, పాత కేటగిరీలన్నిటిని కొనసాగించాలి, కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలి, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలి, అన్నారు పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలి, అన్నారు పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి వేతనాలు పెంచాలి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి. ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలి, వేతనాలు చెల్లించాలి పంచాయతీల అవసరాల ప్రతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచాలి, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలి అన్నారు, అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి అని అన్నారు, మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు పదివేలు కాకుండా 20000 ఇవ్వాలి అని అన్నారు, పంచాయతీ సి సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలి అని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిపి మండల అధ్యక్షుడు దూడయ్య ,రాజు, రాజేందర్ మల్లయ్య,వీరేశం, రమేష్ సురేష్ ,రాజు ,శ్రీను ,లింగయ్య వెంకటరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కావ్య జన్మదిన వేడుకలు



**స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ , 10 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జన్మదినము సందర్భంగా మా ఇల్లు ప్రజా ఆదరణ ఆశ్రమంలో పోశాల కృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఆశ్రమం లోని పిల్లలకు పండ్లను పంపిణీ చేశారు. ఎంపీ కడియం కావ్య ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని వారికి భగవంతుడు ఆశీస్సులు ఉండాలని, రాష్ట్రంలోనే ఉత్తమమైన ఎంపీ గా మంచి పేరొందాలని కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో అభ్యుదయ యువజన సంఘం నియోజకవర్గ కన్వీనర్ పోశాల కృష్ణ, మాజీ సర్పంచ్ ప్రభాకర్ నేరటి. మాజీ వార్డ్ నెంబర్ ఆరెల్లి అశోక్, గుర్రం హరినాథ్, శ్రీనివాస్ చింత యాదగిరి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వ పథకాలు అర్హులు అందరికీ ఇస్తాం

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**బయ్యారం ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా, బయ్యారం, మండలంలో అర్హులందరికీ ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోని రేవంత్ సర్కార్ రేషన్ కార్డులు డబల్ బెడ్ రూమ్ లు తదితర సంక్షేమ పథకాలను శేషబిశలు లేకుండా అందిస్తామని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య గురువారం అన్నారు. మండలంలో రామచంద్ర పురం పంచాయతీ గ్రామాలలో విస్తృతంగా పర్యటించి, ప్రజలతో ముచ్చటించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు కావలసిన మౌలిక వసతులు ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. తమ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట నామాలపాడు గ్రామాన్ని ఎంపిక చేసి గృహ నిర్మాణాలు చేపట్టి నేటి వరకు అర్హులైన వారికి ఇళ్లను లబ్ధిదారులకు అందించలేదని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ తన ఉనికి కోసం సంవత్సరం కాలంగా నియోజకవర్గ ప్రజల పరిస్థితిని పట్టించుకోకుండా అధికారం ఉంటేనే ప్రజలు... లేకుంటే లేదు. అన్న చందాగా వ్యవహరించిన శైలి సరైనది కాదని దీని గమనించి గత ఎన్నికలలో బుద్ధి చెప్పారని, అన్నారు .స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హడావిడి కార్యక్రమాలు చేపట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలు చేస్తున్నారని ఖండించారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళిక రూపొందిస్తుందని, దీర్ఘకాలిక ప్రాజెక్టు సమయం పడుతుందని, స్వల్ప కాలంలో తక్కువ డబ్బుతో, నీటిలభ్యత కోసం దేవాదుల నుండి బయ్యారం చెరువుకు నీటి లభ్యతపై పర్యటించి పరిశీలించామని ,దానిపై ప్రభుత్వం సానుకూ లంగా స్పందించి సాధ్య, సాధ్యల పరిశీలనకు ప్రభుత్వ యంత్రాంగానికి అప్పగించినట్లు తెలిపారు. నీటి వనరుల లభ్యతపై అందుబాటులో ఉన్న అన్ని వనరులను పరిశీలన చేసే క్రమంలో ఏదో జరుగుతుంది ,ఏమో అవుతుంది అనే భావాన్ని బయ్యారం మండల ప్రజలపై రుద్ది బయ్యారం మండల ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని , ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు అంటూ మండల ప్రజలకు తెలిపారు. అనంతరం సోసైటి కార్యాలయంలో చైర్మన్ మూల మధూకర్ రెడ్డి ఆధ్వర్యంలో బాదితులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్ సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలి



**ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):** తను నివాసం ఉంటున్న రేకుల షెడ్డు మొన్నటి ఈదురు గాలులకు నేలమట్టం అయిందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి తనను ప్రభుత్వమే ఆదుకోవాలని కల్లెపల్లి శంకర్ ప్రభుత్వ అధికారులను కోరారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన కల్లెపెల్లి శంకర్ ఎస్సీ కులానికి చెందిన తాను ఇల్లు కట్టుకుని స్తోమత లేక రేకుల షెడ్డు వేసుకొని గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. ఈ మధ్యలో వచ్చిన వేసవి ఈదురు గాలులకు అతని ఇంటి పైకప్పు రేకులు గాలి ఉధృతికి లేచిపోయాయి. నివాసం ఉండడానికి,ఇల్లు, కట్టుకోవడానికి స్తోమత లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. స్థాని క గ్రామ కార్యదర్శి పర్యవేక్షణ చేసి ఉన్నత అధికారులకు సిఫార్సు చేసి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా సాయం చేయాలని శంకర్ కోరారు.

# సిజిఆర్ఎఫ్ కు 14 దరఖాస్తులు



**చిట్యాలఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):** గురువారం రైతు వేదికలో ఏర్పాటుచేసిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ( సిజిఆర్ఎఫ్) కు 14 దరఖాస్తులు అందినట్లు ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్ వి వేణుగోపాలచారి తెలిపారు. రెండు ఫిర్యాదులను సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడే పరిష్కరించి మిగిలిన ఫిర్యాదులను రిజిస్టర్ చేశారు. రానున్న 45 రోజులలో రిజిస్టర్ అయిన ఫిర్యాదులు పరిష్కరించబడతాయని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎప్పుడైనా తమ సమస్యలను టోల్ ఫ్రీ నెంబర్ 1912 గాని పొలం బాట కార్యక్రమంలో గానీ తెలుపవచ్చని ఈ సందర్భంగా సూచించారు ఫోరం ఫైనాన్స్ చరణ్ దాస్ ఫోరం ఇండిపెండెంట్ అభ్యర్థి ఏం రామారావు ఫోరం టెక్నికల్ అభ్యర్థి కే రమేష్ ఎస్ ఈ మల్హార్ ఏవో రాజ్ కుమార్ డి ఈ పాపిరెడ్డి ఏడిఈ సందీప్ పాటిల్ ఏఈలు చంద్రశేఖర్ మణిదీప్ సంజయ్ సబ్ ఇంజనీర్లు, సుమంత్ వెంకటేష్ శ్రీనివాస్ తదితర విద్యుత్ సిబ్బంది వినియోగదారులు పాల్గొన్నారు.

# ఇటీవల మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం



**వర్ధన్నపేట ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఇటీవల మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ . కడమంచి యాదగిరి కుమార్తె సుకన్య కళ్లెం హరీష్ జంగాల కులస్తులు వారికి సహాయం అందించి వారి కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటామని ఎమ్మెల్యే అండగా ఉంటారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం సమ్మయ్య , శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మైదా బుచ్చిమల్లు, తాటికాయల రాములు, పోలేపల్లి శ్రీనివాస్ ,కడమంచి జనార్ధన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమము ,అభివృద్ధికి చిరునామా కాంగ్రెస్ ప్రభుత్వం

**-వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి**



**రాయపర్తి, ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని , ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలంలోని తిరుమలాయపల్లి ,గన్నారం కొండూరు, జింకు రామ్ తండా, కాట్ర పెల్లి, కిష్టాపురం, మురిపిరాల, మైలారం గ్రామాలలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈ రెడ్డి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వ్యవసాయ శాఖ అధికారితో పాటు పాల్గొని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని మాట ఇస్తే తప్పేది లేదన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నదని అన్నారు. దేశానికి పట్టెడన్నం పెట్టే అన్నదాతలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని అన్నారు.ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలు కు 2320 /రూపాయలు అందిస్తున్నదని ఇది కాక అదనంగా సన్నరకం పండించిన రైతుకు క్వింటలకు 500 రూపాయలు బోనస్ కూడా అందిస్తున్న అన్నారు. ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రైతులు తేమశాతం తక్కువగా ఉండేటట్టు చూసుకొని మార్కెట్కు ధాన్యాన్ని తీసుకొని రావాలని కోరారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట దళారులకు విక్రయించి మోసపోవద్దని ఉద్దేశంతోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా కొనుగోలు చేయాలని నిర్వాహకులను కోరారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అధికారులు రైతుల ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసేట్లు చూడాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం, ఏపిఎం కిరణ్ కుమార్, సీసీలు దేవేంద్ర, అనిత, యాదగిరి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మహేందర్, సీనియర్ నాయకులు ముద్రబోయినవెంకన్న, రత్నాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, యాదవ రెడ్డి,మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి,వనజ రాణి, దేవస్థాన డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ఎండీ నయీమ్, మద్దెల వెంకటేష్, పాల్వంచ కోటేశ్వర్, మాజీ సర్పంచ్ లేతాకుల యాదవ రెడ్డి, చిర్ర శ్రీధర్, షాజహాన్, పిరనీ ప్రవీణ్, చెడుపాక వెంకట్, చెడుపాక రాజు, భీమ్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, రైతులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యయత్నంకు పాల్పడిన మిర్చిరైతు

**-ఫెర్టిలైజర్ వ్యాపారి మిర్చి బస్తాలను తీసుకెళ్లడంతో మనస్థాపానికి గురి**



**వాజేడు, ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
ఫెర్టిలైజర్ వ్యాపారి తన అప్పు తీర్చాలంటు మిర్చి కళ్లంలోని మిర్చి బస్తాలను తీసుకెళ్లడంతో మనస్థాపానికి గురైన రైతు బొగట నర్సింగరావు పురుగుల మందు త్రాగి ఆత్మహత్య యత్నంకు పాల్పడిన ఘటన ములుగు జిల్లా వాజేడు మండల ంలోని ధర్మవరం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకా రం ధర్మవరం గ్రామానికి చెందిన బొగట నరసింగరావు(35) ఫెర్టిలైజర్ వ్యాపారి బొల్లే ప్రశాంత్‌కు అప్పు ఉండడంతో బుదవారం సాయంత్రం సమయంలో అప్పు తీర్చాలని ఫెర్టిలైజర్ వ్యాపారి రైతు నరసింగరావు ను అడిగాడని, ప్రస్తుతం ఇప్పుడు తాను అప్పు తీర్చలేనని రైతు తెలపడంతో రైతు మిర్చి కళ్లంలోని మిర్చి బస్తాలను ఫెర్టిలైజర్ వ్యాపారి తీసుకెళ్లడంతో మనస్థాపానికి గురైన రైతు నరసింగరావు గుర్తు తెలియని పురుగుల మందు త్రాగి బుదవారం రాత్రి సమయంలో అత్మహత్య యత్నంకు పాల్పడ్డాడని స్థానికులు తెలిపారు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా నరసింగరావు ను ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ అసుపత్రికి తరలించి వైద్యం అందింస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**-నియోజకవర్గం ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**స్టేషన్ ఘనపూర్, నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):-**
అవినీతి రహిత పాలన అందించడమే నా లక్ష్యమని దీనికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ల తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా మండలానికి సంబందించిన 77మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 77లక్షల 08వేల 932రూపాయల విలువ గల చెక్కులను అలాగే 38మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 11లక్షల 99వేల రూపాయల విలువగల చెక్కులను మొత్తం 88లక్షల 07వేల 932రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారుల కు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా వెంట వెంటనే పరిశీలించి త్వరితగతిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడిం చారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్ర మానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీతో పాటు అన్ని వర్గాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి 6వేల కోట్లతో రాజీవ్



యువ వికాసం పథకాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. 60వేల నుండి 4లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే ఈ పథకాన్ని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులలో గాని, అమలు చేసే సంక్షేమ పథకాలలో కానీ ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాని దీనికి అధికారులు సహకరించాలని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు నియోజకవర్గం లో అవినీతి కి తావులేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డి, ఆర్డివో వెంకన్న, ఇతర అధికారులు, లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుడు వేల్పుల నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వము ఆదుకోవాలి

**-పంచాయతీ కార్మికుడు వేల్పుల నాగరాజు కు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించి మెరుగైన వైద్యం అందించాలి**

**-ఎంపీడీవో కార్యాలయంతో బైఠాయించి ధర్నా నిర్వహించిన గ్రామపంచాయతీ కార్మికులు**

**-సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు**

**రఘునాథపల్లి, ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండలంలోని మేకల గట్టు గ్రామపంచాయతీలో స్తంభాలకు వీధిలైట్లు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురైప్రమాదకర పరిస్థితులలో వైద్య చికిత్స చేయించుకుంటున్న వేల్పుల నాగరాజుకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించి మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు ధర్నా వద్దకు వచ్చిన ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందించి స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఎంపీడీవో కార్యాలయాన్ని వదిలిపెట్టి పోయే ప్రసక్తే లేదని తేల్చి చెప్పడం జరిగింది. ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా మల్టీ అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకోవాల్సిన మల్టీపర్పస్ వర్కర్ విధానం గ్రామపంచాయతీ కార్మికుల ప్రాణాలకు చె లగాటంగా మారిందని తీవ్రంగా మండిపడ్డారు. కారోబార్ గా పనిచేస్తున్న వేల్పుల నాగరాజును మల్టీ పర్పస్ వర్కర్ కాబట్టి పంచాయతీ కార్యదర్శి చెప్పిన ఏ పని అయినా చేయాలని ఒత్తిడి చేయడంతో గ్రామంలో స్తంభం వీధిలైట్లు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై తీవ్రంగా గాయపడ్డాడని దీనికి సంబంధిత అధికారులు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు ప్రమాదానికి గురైతే కార్మికుడిదే తప్పని వైద్య ఖర్చులు వారి కుటుంబమే పెట్టుకోవాలని ప్రభుత్వం ఇవ్వదని అత్యంత నీచంగా నిర్లక్ష్యంగా సంబంధిత డిపార్ట్మెంట్ నుండి మాట్లాడడం ఇది మంచి పద్ధతి కాదని సిఐటియుగా సహించమని హెచ్చరించారు. పర్మినెంట్ వారికే అన్ని వర్తిస్తాయి వీళ్ళు పర్మినెంట్ కాదని చెప్పేసి గ్రామపంచాయతీ కార్మికులను చులకనగా చూడడం తగదన్నారు. వేల్పుల నాగరాజు కార్పోరేట్ ఆసుపత్రిలో తనను బతికించడం కోసం తమ కుటుంబం నిరుపేదలైనప్పటికీ తోచిన మేరకు అప్పులు చేసి వైద్యం చేయించుతుందని వారికి పూర్తిస్థాయిలో వైద్యం చేయించే స్తోమత లేకపోవడంతో వారు తీవ్ర మనోవేదనకు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా పంచాయతీరాజ్ అధికారి దృష్టికి తీసుకెళ్లిన పంచాయతీ కార్మికులు ప్రమాదం గురైతే మాకెందుకులే అనే పద్ధతుల్లో వారి ధోరణి



కనబడుతుందని ఈ పద్ధతి అధికారులలో ఉండకూడదని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పంచాయతీ కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని వారిని ప్రమాద బీమా ఎక్స్గ్రేషియా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నాగరాజు కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఉమ్మగొని రాజేష్ వ్యవసాయ కారణంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాపురం మహేందర్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు రాపోలు రాజ్ కుమార్, బి. సత్య నారాయణ, కొయ్యడ బిక్షపతి, నల్లా రాజన్న, ఎండీ అజ్మత్, షారోన్, ప్రభాకర్, నీలం మధు,యాదలక్ష్మి, రేణుక అన్ని గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు



**వరంగల్ సిటీ,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
డివిజన్లో తరచుగా కరెంటు నిలిచిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున డివిజన్లో నూతనంగా నాలుగు ట్రాన్స్ ఫార్మర్లు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ శాఖ వారిచే ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. డివిజన్లో లో వోల్టేజీ కారణంగా ఇంట్లోని విద్యుత్ ఉపకరణాలు పాడైపోతున్నాయని, కొన్ని ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నందున డివిజన్లోని ఉర్సు హరిజన వాడ, కరీమా బాద్ పటేల్ విగ్రహం వద్ద 100 కేవి ట్రాన్స్ఫారం లను తొలగించి 160 కె వి ట్రాన్స్ఫర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డివిజన్ లో నూతనంగా ఏర్పడిన కాలనీలో 100 కేవి ట్రాన్స్ఫారంలు ఎల్లమ్మ తాళ్ల మం డువ, వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఎదురు ఏర్పాటు చేస్తారని దీని వల్ల కొంత మేరకు కరెంటుకు అంతరాయం కలగకుండా ఉంటుందని కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపినారు. కార్యక్రమంలో కరీమాబాద్ సబ్ స్టేషన్ ఏఈ సంపత్, లైన్మెన్ కోడెం సాంబయ్య లు ఉన్నారు.

## కాఫేడ్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



**వాజేడు, ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా వాజేడు మండలంలోని శ్రీరామ్ నగర్ గ్రామంలోగల ఐదుగురు నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి ఒక బ్యాగ్ లో 3వేల రూపాయల విలువగల నిత్యవసర సరుకులను సంస్థ యానిమేటర్ పొడెం స్వరూప గురువారం పంపిణీ చేశారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..



**-ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్**

**-రూ.1.27 కోట్లు వడ్డీలేని లరుణాల చెక్కులు పంపిణీ**

**డోర్నకల్,ఏప్రిల్ , 10 (ప్రజాజ్యోతి):** మహిళలను కోటీశ్వరులను చేయడం మే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, అందుకు వారి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రు నాయక్ అన్నారు. గురువారం డోర్నకల్ మండల కేంద్రంలోని బిషప్ హాజరయ్య ఫంక్షన్ హాల్ లో వడ్డీలేని రుణాల చెక్కులను రూ. 1.27 కోట్లు మహిళా సమాఖ్య సంఘాలకు ఎమ్మెల్యే పంపిణీ చేశాడు.అనంతరం డి ఆర్ డి ఏపీఎం శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సామావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకే వడ్డీలేనిరుణా లుఅందజేస్తున్నామన్నారు.వంద శాతం వడ్డీ రాయితీ రుణాల పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన వడ్డీని మహిళలకు చెల్లిం చడంతో విఫలమైందని విమర్శి ంచారు. డోర్నకల్ నియోజక వర్గంలో రూ. 8 కోట్లు వడ్డీలేని రుణాలు అందించగా ,అందులో .మహిళలను ఆర్థికంగానిల దొక్కుకునేందుకే బ్యాంకు లింకేజీ,వడ్డీలేని రుణాలు, సోలార్ ప్లాంట్లు మహిళ పొదుపు సంఘాల సభ్యులకు అందించినట్లు తెలిపారు. పెట్రోల్ బంకులను కూడా వారికి అందించి వారిని కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తధానంతరం కళ్యాణ లక్ష్మి షాజీ ముబారక్ 47 చెక్కులని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ చేతుల మీద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లోఎంపీడీవో శ్రీనివాసరావు, తాసిల్దార్ కృష్ణవేణి, స్పెషల్ ఆఫీసర్ నరసింహమూర్తి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, మూడు మండలాల ఇన్చార్జి కాలం రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు డిఎస్ జగదీష్, పట్టణ అధ్యక్షుడు కాల సుమేర్ చంద్ జైన్, ఉపాధ్యక్షుడు యల్లవుల హరికృష్ణ, ఖాదర్ బాబా, శీలం శ్రీనివాస్,సీసీలు స్వర్ణలత, మంజుల, రాధా, నళిని, కవిత, వివో ఏలు మహిళా సంఘులు పాల్గొన్నారు.

---

# సంగెం మండలంలో "గావ్ చలో బస్తీ చలో" కార్యక్రమం

**-నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలి**

**-బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు**

**సంగెం,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):** బూత్ స్థాయిలో కనీసం పది మంది కార్యకర్తలను కలిసి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు అన్నారు. గురువారం రోజున మండలంలోని మండలంలోని గంగపుత్ర కమిటీ హాల్లో ఏర్పాటు చేసిన గావు చలో అభియాన్ బస్తీ చలో అభియాన్ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు డి.చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గొర్లకాపర్ల సంఘం కన్వీనర్ జక్క చేరాలు యాదవ్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రంగరాజు కృష్ణ,మాజీ మండల అధ్యక్షులు నరహరి సమ్మిరెడ్డి,మండల నాయకులు ఫైండ్ల శ్యామ్,భూత్ అధ్యక్షులు అబ్బరబోయిన ప్రభాకర్,బోనాల గోపాల్, సింగారపు శ్రీను,ఇమ్మడి బాబు,గండ్రాతి పాని శేఖర్,పవన్ సాయి స్వాగత్ కుమారస్వామి, మురళీధర్ మల్లేశం బెజ్జంకి రాజు రామచంద్ర దాసరి కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

---

# నిరంతర విద్యుత్ కు సమ్మర్ యాక్షన్ ప్లాన్

**-విద్యుత్ ఉద్యోగులకు తండా వాసులు అభినందనలు**



**మరిపెడ,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):** వేసవి లోమెరుగైన నాణ్యమైన విద్యుత్ అందించెందుకు నిరంతర విద్యుత్ సరఫరాకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసి నట్లు ఎన్పీడీసీఎల్ మరిపెడ ఏ ఈ పావని గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని చౌక్లతండా లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏర్పాటు చేసిన 25 కెవి ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొర్రూర్ డివిజనల్ అధికారి మధుసూదన్,ఏ డి ఈ అజయ్ ల ఆదేశాల మేరకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరా లో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా మందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మరిపెడ లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్య ఎక్కడెక్కడ ఉన్నదో గుర్తించి సమ్మర్ యాక్షన్ లో భాగంగా ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ లో వోల్టేజ్ సమస్య లేకుండా పరిష్కరించనున్నట్లు తెలిపారు. విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతున్న తండా వాసులకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమం లో సబ్ ఇంజనీర్ మహమూద్,లైన్ ఇన్స్పెక్టర్ లు యాకుబ్ లైన్ మెన్ లు బికోజీనాయక్, ఏ ఏల్ ఎం నాగమల్లు,కట్టర్ల సురేష్,రవి, కాలని వాసులు పాల్గొన్నారు.

---

# 16వ డివిజన్ లో "గావ్ చలో..బస్తీ చలో" కార్యక్రమం..!



**సంగెం/గీసుగొండ,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):** గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా బీజేపీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని 16వ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు జాలిగాపు ప్రసన్న-రాంప్రసాద్ అన్నారు. గురువారం రోజున గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో భాగంగా 16వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా డివిజన్ ఇంచార్జ్ గా కొంగర రవికుమార్ హాజరై మాట్లాడుతూ.. ప్రతి భూత్ కు ఇంచార్జిని ఏర్పాటు చేసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయలని కోరారు. ఈ కార్యక్రమంలొ బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గట్టికొప్పుల రాంబాబు,జిల్లా కాన్సిల్ మెంబెర్ గోదాశి అశ్విని కుమార్,కార్యక్రమ కన్వినర్ బైకని వెంకటేష్,కో కన్వినర్ దిలీప్,వేణు,బీజేపీ సీనియర్ నాయకులు అరే కుమారస్వామి,సుంకరి రాజు,బీజేపీ జిల్లా కార్యాలయం కార్యదర్శి కంది క్రాంతికుమార్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ల్యాద రాజేష్,డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతల శ్రీనివాస్,డివిజన్ బీజేపీ నాయకులు సభవత్ నాగరాజు,గణేష్,మల్లెల శంకర్,బండారి నాగరాజు,భూత్ అధ్యక్షులు సరిత,బొంత అశోక్ గోదాసి లింగమూర్తి,పొలాబోయిన నవీన్,పర్శ నాగరాజు,బీజేపీ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

---

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



**కోడకండ్ల రూరల్ ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):** మండలంలోని రామవరం గ్రామానికి చెందిన కారుపోతుల రేవతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ల అదేనుసారం గురువారం వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటాలను పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. కాంగ్రెస్ పార్టీ మి కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఏం సి డైరెక్టర్ గిరిగాని క్రాంతి కుమార్,గ్రామ పార్టీ అధ్యక్షులు పెంతల సురేందర్ రెడ్డి,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రతినిధులకు ఘన సన్మానం.



**నర్సంపేట,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా కమిటిలో ఎన్నికైన నర్సంపేట డివిజన్ కు చెందిన జర్నలిస్టులు జిల్లా కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు మహాదేవుని జగదీష్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కందుల శ్రీనివాస్ గౌడ్, శీలం రమేష్, కంచర్ల కుమార్, మహమ్మద్ చాంద్ పాషా, పల్లెల్ల సోమేశ్వర్ రావు లను నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు లు మార్కెట్ కమిటి కార్యాలయంలో సన్మానం జరిగింది.

# వడగండ్ల వాన బీభత్సంతో నష్టపోయిన అరటితోట రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

**-ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ**



**ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):** గాలి దుమా రం,వడగండ్ల వర్షం వల్ల కొన్ని రోజుల్లో పంట చేతికి వస్తుందని ఆశించిన అన్నదాత పిట్టల సురేష్ కు తీరని నష్టాన్ని కలిగించిన వడగండ్ల వాన బీభత్సం బాధాకర విషయమని,అకాల వర్షంతో నష్టపోయిన రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని,పంట నష్టాన్ని అంచనావేసి వెంటనే సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్లకు నివేదికలను పంపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. వడగండ్ల వాన బీభత్సంతో వెంకటాపూర్ మండల కేంద్రంలో ఇప్పటివరకు ఏ రైతు అరటిసాగుకు ముందుకు రాకపోయినా మొట్టమొ దటిసారి అరటి సాగుకు ముందుకొచ్చి చేయాలనే తపనతో ఎంచుకున్నాడని అన్నారు. తనకున్న మూడు ఎకరాలలో అరటితోట సాగు చేస్తున్న పిట్టల సురేష్ మొన్న వచ్చిన సుడిగాలి విధ్వంసానికి ఇంకో 30 రోజుల్లో చేతికి వచ్చే అరటి గెలలు అరటి తోట పూర్తిగా కుప్ప కూలిపోవడం చాలా బాధాకరమని,చేతికి వచ్చిన పంట నష్టపోవడం తో బాధిత రైతు పిట్టల సురేష్ నారాయణలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని తనకున్న మూడెకరాల అరటి తోటకు రూ. 6 లక్షలు నష్టం వాటిల్లిందని వాపోయారు. రైతు పిట్టల సురేష్ కు నష్టపరిహారంగా రూ. 6 లక్షల రూపాయలు చెల్లించాలని ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయశాఖ అధికారులు అరటి తోటను సందర్శించి తగు రిపోర్టు పంపించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మోరె లింగస్వామి మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దొమ్మటి రమేష్ మాదిగ,భాస్కర్ మాదిగ పాల్గొన్నారు.

## ప్రతి పేదవాన్ని కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం

**-ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రనాయక్...**



**డోర్నకల్ ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
ప్రతి పేదవాని కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం అని, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని తోడేళ్లగూడెం, వెన్నారం, ఉయ్యాలవాడ గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ %ొ % భారత రాజ్యాంగ పరిరక్షణకై, స్వతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ లాంటి వారి పై బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి ఆ మహాత్ముల ప్రతిష్టలను దెబ్బతీయాలని చూస్తున్న బీజేపీ సర్కార్ కు బుద్ధి చెప్పాలని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అయిన అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై వారు రచించిన రాజ్యాంగం పై చేసిన ఆరోపణల దృష్ట్యా మనందరం అర్థం చేసుకోవాలి బీజేపీ సర్కార్ రాజ్యాంగం పై చేసిన ఆరోపణలను ప్రజలందరూ అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియాన్ని అందిస్తున్నాం ప్రజల సంతోషమే కాంగ్రెస్ పార్టీ సంతోషమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను కలిచేసి అప్పుల రాష్ట్రంగా తయారు చేసీ రాష్ట్రాన్ని దివాలా తీసిందన్నారని, కానీ మా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత వాళ్ళు చేసిన అప్పులను అసలు మిత్తి కట్టుకుంటూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, కోఆర్డినేటర్ కాలం రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుకాసంశేఖర్, మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా, గ్రామ పార్టీ అధ్యక్షులు నీరుడి నరేష్, తాళ్లపల్లి రాము, గడ్డం సంపత్, గందుబాబు, , ఆంగోత్ వెంకన్న, దబ్బా శ్రీనివాస్, పగిడిపాల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు పగడాల మధు,యల్లవుల హరికృష్ణ, చేన్నబోయిన కృష్ణ, బుల్లెట్ వెంకట్, తేనె బ్రహ్మయ్య, కుడితి నరేష్, పగడాల నాగరాజు, యలమద్ది వెంకయ్య,బండి ఉదయ్,బాలబోయిన వీరబాబుశెట్టి వెంకన్న,తాళ్లూరి రామయ్య, హనుమ,మాధ శ్రీను,కోటి లింగం, తాల్లపల్లి రాము,రెడ్డబోయిన శంకర్,మామిడి నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్యాస్ డెలివరీ బాయ్స్ అదనపు చార్జీలు వసూలు

**-హోటల్స్ టిఫిన్ సెంటర్స్ కు అధిక ధరలకు విక్రయం**

**-మంథని రవితేజ మాదిగ యువసేన మండల అధ్యక్షులు**



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
మహాదేవపూర్ మండల కేంద్రంలో ఓ గ్యాస్ డెలివరీ బాయ్ అధిక వసులకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటున్నారని మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ తెలిపారు . మండలంలోని డెలివరీ బాయ్స్ కనీసం డ్రెస్ కోడ్ వాడకుండా సర్వీస్ చేయడం మరియు గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ లను కనీసం ఇంట్లో తీసుకురాకుండా రోడ్లమీదనే ఇచ్చి పోతున్నారని దీనితో పాటు అధిక వసూల్లు చేస్తున్నారని ఆయన అన్నారు. అదే కాకుండా మండల కేంద్రంలోని హోటల్లు టిఫిన్ సెంటర్లకు విక్రయిస్తూ అధిక వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ఈ తరుణంలో ఉన్నత అధికారులు గ్యాస్ డెలివరీ బాయ్స్ ఏం చేస్తున్నారని ఆరా తీయాలని హోటల్లో టిఫిన్ సెంటర్లో అధికంగా ధరలతో గ్యాస్ సిలిండర్లను ఇస్తూ అత్యవసర సమయాల్లో ప్రజలకు ఇబ్బందులు ఉన్న గ్యాస్ సిలిండర్లు ఇవ్వకపోవడం ప్రజలకు ఇబ్బందిగా ఉందని వీటి పైన అధికారులు దృష్టి సారించి డెలివరీ బాయ్స్ సిలిండలను ఇంట్లో దింపి వెళ్లేలా అధిక వసూళ్లు చేయకుండా అధికారులు ఆదేశాలు ఇవ్వాలని అలా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మంథని రవితేజ డిమాండ్ చేశారు.

# రైతు సంక్షేమ అభివృద్ధికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- చాకలి ఐలమ్మ మార్కెట్ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్**



**పాలకుర్తి ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
మండలంలోని మల్లంపల్లి బిక్య నాయక్ తండ,కొండాపురం పెద్దతండ,బొమ్మెర, అయ్యంగార్ పల్లి,కోతుల బాద, దుబ్బ తండా,తీగరం, మంచుపుల, గ్రామంలలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చైర్మన్ లావుడియా మంజుల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు పండించిన వరి ధాన్యమునకు మద్దతు ధర క్వింటాకు 2300, ఏ గ్రేడ్ కు 2320 ధరతో సన్న ధాన్యానికి బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు. రైతులు దళారులతో మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలుల్లో రైతులు మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మాజీ దేవస్థానం చైర్మన్ కృష్ణమూర్తి మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు మాజీ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు మాజీ ఎంపీపీ యాక సోమయ్య మాజీ సర్పంచ్ యకాంతరావు పోగు శ్రీనివాస్ జలగం నాగభూషణం వాలు నాయక్, మార్కెట్ డైరెక్టర్ గోనే అశోక్ రెడ్డి చిన్న యాకయ్య మాదాసు హరీష్ ఎస్ సి సెల్ అధ్యక్షులు గాదపాక భాస్కర్ బీసీ సెల్ అధ్యక్షులు బైకని ఐలేష్ ,లావుడియా భాస్కర్ నాయక్ మహిళ అధ్యక్షురాలు మనమ్మ మాజీ కోఆప్షన్ ఎండి మదర్ ఏపీఎం పిట్టల నరేందర్ సీసీలు వెంకన్న వెంకటేశ్వర్లు అనురాధ శోభ యాదగిరి ఏఈఓ రాధిక దీపక్ నాయకులు నల్ల మాస రమేష్ బొమ్మగాని భాస్కర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గూగులోతు సోములు లావుడియా బాలాజీ మంగ అంజయ్య లకవత్ రవి బత్తిని సురేష్ ముస్కు మహేందర్ రెడ్డి వల్లాల కుమారస్వామి లకావత్ కిషన్ కుమార్ జోగు పరశురాములు మరియు రైతులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులుగా శ్రీరామ్ చందర్ ఎన్నిక



**వర్ధన్నపేట ఏప్రిల్ , 10 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా టి యూ డబ్ల్యూ జె అధ్యక్షులుగా వర్ధన్నపేటకు చెందిన సీనియర్ జర్నలిస్టు శ్రీరామ్ రామ్ చందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పలుసార్లు జరిగిన ఎన్నికల్లో. ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. బుధవారం సాయంత్రం వరంగల్ లో టీయుడబ్ల్యూ జె జిల్లా మహాసభ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా శ్రీరామ్ రామచందర్ ఎన్నికయ్యారు వరంగల్ జిల్లా కేంద్రంలోని జర్నలిస్ట్ పరపతి సంఘం కమ్యూనిటీ హాల్ లో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నారాయణ ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఎన్నికల ఇన్చార్జిగా సీనియర్ జర్నలిస్టు లు వ్యవహరించి ప్రక్రియ పూర్తి చేశారు. టి యుడబ్ల్యూ జె వరంగల్ జిల్లా మూడవసారి నూతన అధ్యక్షులుగా శ్రీరామ్ రామచందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మట్ట దుర్గాప్రసాద్,కోశాధికారి గోపాలకృష్ణ ఉపాధ్యక్షులుగా కురుణ వెంకటేశ్వర్లు, జన్ను స్వామి ఎం జగదీశ్వర్, సహాయ కార్యదర్శిగా సతీష్ కుమార్ ,రాజు,కార్యవర్గ సభ్యులుగా హుస్సేన్ పాషా, ఎండి బాబర్, మంచోజు సత్యనారాయణ, అబ్దుల్ రజాక్, కంచర్ల కుమార్, సోమేశ్వరరావు ,శ్రీనివాస్ రమేష్ శ్రీనివాస్ లక్ష్మణ్ పరమేశ్వర్, చాంద్ పాషా పలువురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..

## పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి

**-సిపిఎం నిరసన**

**పాలకుర్తి ఏప్రిల్ , 10 (ప్రజాజ్యోతి):**
పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు గురువారం నియోజక వర్గ కేంద్రం రాజీవ్ చౌరస్తాలో పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ ధర పెరగడం వలన నిత్యవసర సరుకుల ధరలతో ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారులినిత్యవసర సరుకుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సరుకుల వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు. సామాన్య పేద మధ్యతరగతి వారు గ్యాస్ ధర చూస్తే కట్టెలపోయే మేలు అనేటు వంటి పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తూ వినియోగదారులపై భారం మోపుతోందన్నారు. పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని లేనియెడల ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, నాయకులు కౌడగని మల్లేష్, నక్క రవి, శ్రీలత, సిఐటియు నాయకులు పరశురాములు, కుమార్, ఎల్లయ్య, మైబు, అబ్బాస్, కరీం తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ సంబరాలు



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):**
సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రి వరంగల్ తూర్పు కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు తెలుపుతూ ఆత్మీయ సమ్మేళనంని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరు చురుగ్గా పాల్గొన్నారు. ఈ కళాశాల దేవాలయం అనీ గురువులు దైవంతో సమానమనీ ఈ కళాశాలలో సీటు పొందడం అదృష్టమనీ విద్యార్థులు తెలిపారు. ద్వితీయ సంవత్సరం, ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈ కళాశాల పేరు నిలబెట్టే బాధ్యత యువతగా తమమీద ఉందని, పోటీ పరీక్షలలో తప్పకుండా పాల్గొనాలనీ తృతీయ సంవత్సరం విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలని తెలిపారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# తెరాస తొలిదశ మలి దశ ఉద్యమకారుడు తొట్టి సత్యం మృతి

**- పరామర్శించిన నర్సంపేట ఎక్స్ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**కొత్తగూడ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి**

కొత్తగూడ మండలం పోగులపల్లి గ్రామం లో తెలంగాణ రాష్ట్ర సమితి తొలిదశ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తొట్టి సత్యం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతు గడచిన రాత్రి 11 గంటలకు మృతి చెందాడు ఇట్టి విషయం తెలిసిన ఉద్యమ నాయకుడు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పొగుళ్లపల్లి గ్రామంలో తొట్టి సత్యం మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేసరు. బీఆర్ఎస్ పార్టీకి వారి సేవలు చిరస్మరణీయం తొట్టి సత్యం ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా కోరుకుంటున్నాను. సత్యం మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ములుగు నియోజకవర్గ ఇంచార్జి మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మృతునికి నివాళులు అర్పించారు. సత్యం కుటుంబానికి సానుభూతిని తెలిపారు. లిఈ కార్యక్రమంలో మండల సీనియర్ ఉద్యమ నాయకులు కొనకంచి నాగమల్లీశ్వర్ రావు,కొమ్మనబోయిన మల్లయ్య,ఊళ్లేంగుల బాలకొమురు, నక్క సాంబయ్య,గుళ్ళపల్లి శ్రీను,



వాసం వెంకన్న, బంగారు నారాయణ ,పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, నెహ్రూ, భానోత్ వీరన్న, అజ్మీర రవి,పడాల నాగేశ్వరరావు, ఎంపిటిసి ననుబోతుల స్వప్న లింగన్నయాదవ్,దానం నారాయణ,నామోజు కనకాచారి, కావట్టి సతీష్ మల్లేష్ యాదవ్, కొలిపాక సదానందం, కత్తుల కుమారస్వామి, సంఘీ కుమారస్వామి ,భూక్య సంతోష్, నామోజు కనకాచారి,గుంటుక యాకయ్య,పల్లె శివ,భైరబోయిన చిరంజీవి, ముఖ్య నాయకులు అందరు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన ఐజెయు యూనియన్ సంబురాలు

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):**



వరంగల్ జిల్లా ఐజెయు నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నిక కాగా గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఐ జె యు వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాం రాంచందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాసులు పేలుస్తూ సంబురాలు చేసుకున్నారు. అనంతరం పలువురు జర్నలిస్ట్ లు నూతన కమిటీ కి అభినందనలు తెలియజేస్తూ, నూతన కమిటీ జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్, ఉపాధ్యక్షులు కుర్న వెంకటేశ్వర్లు, జన్ను స్వామి, జాయింట్ సెక్రటరీ బొమ్మగాని సతీష్ , చింతనూరి రాజు, కార్యవర్గ సభ్యులు బాబర్, హుస్సేన్ పాషా, అక్రం, సీనియర్ నాయకులు సంగోజు రవి, పిన్నా శివకుమార్, బుదారపు శ్రీను, బొడ్ల రవీందర్ నాద్, విజయ్ రాజ్, నయిం పాషా, పెరుమాండ్ల మధుసూదన్, కందుల శ్రీధర్, దివ్వెల పూర్ణ చందర్, పారిజాతం సంతోష్ కుమార్, రాజేందర్, ఇస్మాయిల్, సాజిద్ పాషా, ఓంప్రకాష్, కూచన సంతోష్, గణేష్, బషీర్, జన్ను శ్యామ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆరెస్ యూత్ అధ్యక్షుడిని పరామర్శించిన రాష్ట్రసోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్ రెడ్డి



**సంగెం,ఏప్రిల్10 (ప్రజాజ్యోతి):**

బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెండ్లి పురుషోత్తం రెడ్డి తల్లి పెండ్లి కొమురమ్మ (మాజీ సర్పంచ్)ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిన విషయమే... కాగా గురువారం రోజున రెడ్కో మాజీ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పేరాల రఘుపతి,గ్రామ అధ్యక్షుడు అనుముల ప్రతాప్,మాజీ ఎంపీటీసీ కొనుకటి మొగిలి,మండల యువజన నాయకులు జున్న రాజు యాదవ్,బొమ్మాల శంకర్, పోశాల ప్రవీణ్,చిర్ర రాజకుమార్,ఇమ్మడి సుమన్,ప్రేమ్ కుమార్,శశి కుమార్,రమేష్,షకీల్,ఉదయ్,సునీల్,రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని తరలించి ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యం

**నెలరోజులు గడిచినా అధికారులు స్పందించలేదు**
**గ్రామ తరలింపు పై కదం తొక్కిన పరుషురాంపల్లి గ్రామస్థులు**
**ఓసి త్రీ ప్రధాన రహదారిపై టెంట్ వేసే ప్రయత్నం**
**క్రిమిసంహారక మందు డబ్బాలతో వచ్చిన గ్రామస్థులు**
**పోలీసులు,గ్రామస్థుల మధ్య తోపులాట**
**గ్రామస్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన పోలీసులు**

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 10**

ఓసి త్రీ నిర్వాసిత గ్రామమైన పరశురాంపల్లిని తరలించి ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని గురువారం గ్రామస్థులు పెద్ద ఎత్తున ఓసి త్రీ రహదారిపై ఆందోళన చేపట్టారు నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని చెప్పిన అధికారులు మాట తప్పారని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఉదయం ఓసి త్రీ ప్రధాన రహదారిపై బైఠాయించి టెంటు వేసే ప్రయత్నం చేశారు. ఆందోళన కార్యక్రమానికి వచ్చే సమయంలో కొద్ది మంది గ్రామస్థులు తమ వెంట క్రిమిసంహారకమందు డబ్బాలను వెంట తెచ్చుకున్నారు. అవసరమైతే ఇక్కడే ఆత్మహత్య చేసుకుంటామని ఆందోళనకు దిగారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. వారి వద్ద నుండి క్రిమిసంహారక మందు డబ్బాలను లాక్కున్నారు. ఇది ఇలా ఉండగా గత నెల 10న మా గ్రామాన్ని తరలించి న్యాయం చేస్తామని చెప్పిఒకపక్క కాలుష్యం మరోపక్కబ్లాస్టింగ్ మోతలతో ఇబ్బందులు పడుతున్నామని ఆందోళనకు దిగిన పరుశురాంపల్లి గ్రామస్థులకు సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పోలీసు అధికారులు నచ్చజెప్పి నెల రోజుల్లో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అప్పటినుండి ఇప్పటివరకు అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో తిరిగి మళ్లీ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాలుష్యం నుండి కాపాడాలంటూ మా గ్రామాన్ని తరలించాలని ఆందోళనకు దిగడంతో ఓసి త్రీ రహదారిపై ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ముందస్తు సమాచారం తెలుసుకున్న పోలీసులు సకాలంలో అక్కడికి చేరుకొని రోడ్డుపై టెంటు వేయకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో గ్రామస్థులు పోలీసుల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. పరిస్థితి చేయి దాటి పోతుండడంతో చిట్యాల సిఐ మల్లేష్ , గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ల ఆధ్వర్యంలో రేగొండ ఎస్సై సందీప్ కుమార్, మొగుళ్ళపల్లి ఎస్సై అశోక్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, భూపాలపల్లి ఎస్సై మచ్చ సాంబమూర్తి, ట్రైనీ ఎస్ ఐ అమూల్య లు ఆందోళన వద్ద గ్రామస్తులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు సంయమనం పాటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గోడును వెల్లబోసుకోగా సింగరేణి జిఎం స్పందించి ఐదు రోజుల్లో గా పరశురాం పల్లి సమస్యను సింగరేణి సిఎండి దృష్టికి తీసుకెళ్లే విధంగా గ్రామస్థులను అక్కడికి తీసుకెళ్తానని లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు. సుమారు నాలుగు గంటల పాటు ఓసి త్రీ రహదారిపై ఆందోళన కొనసాగింది.



# సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త.

**-ఎస్ఐ తిరుపతి.**



**బయ్యారం, , ఏప్రిల్ 10. ప్రజా జ్యోతి**

ఈ ఆధునిక యుగంలో టెక్నాలజీ సహాయంతో అనేక మంచి కార్యకలాపాలు,మోసాలు జరుగుతున్న సందర్భాలున్నాయి. ఈ కోవకె చెందిందే ఈ సైబర్ క్రైమ్. ఈ ఆన్లైన్ మోసాన్ని ప్రజలకు ఎప్పటికీ అప్పుడు తెలియపరుస్తూ వారిలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది పోలీస్ శాఖ. ఈ విషయమై బయ్యారం కె. తిరుపతి ఆదేశానుసారం సైబర్ మోసాల పట్ల విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలు బయ్యారం మండల వ్యాప్తంగా నిర్వహిస్తూ ఆన్లైన్ బెట్టింగ్,హానీ ట్రాప్,ఓటీపీ ఫ్రాడ్స్,అపరిచిత వ్యక్తుల నుండీ వచ్చే వీడియో కాల్స్,ఆన్లైన్ గేమ్స్ పట్ల జాగ్రత్త వహించకపోతే మన బ్యాంకు ఖాతా ఖాళీ చేస్తారనీ,ఒకవేళ పొరపాటున సైబర్ ఉచ్చులో పడితే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేసినట్లయితే బ్యాంకు ఖాతా హోల్డ్ లో పెట్టి సొమ్ము రికవరీ చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలను చైతన్య పరచడానికి సైబర్ అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ పాపారావు,కానిస్టేబుల్స్ సారంగపాణి, కనక, సుబ్రమణ్యం,రాజేశ్వరి,సుభద్ర,శ్రీలత,జ్యోతి పాల్గొన్నారు.

# మానవ సేవ సంస్థ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నాంపల్లి యాదవ్



**సంగెం,ఏప్రిల్10(ప్రజాజ్యోతి):**

మానవ సేవ సంస్థ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా సీనియర్ జర్నలిస్ట్ అపరాతి నాంపల్లి యాదవ్ ని,నియమించినట్లు గురువారం మానవసేవ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మమ్మద్ అబ్దుల్ ఖాదర్ తెలిపారు. అనంతరం రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నియమితులైన నాంపల్లి యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖలలో ప్రజలకు సరైన సమాచారం ఇవ్వకుండా ప్రజల పట్ల దురుసుగా ప్రభుత్వ అధికారులు ప్రవర్తించిన,మానవ హక్కులకు భంగం కలిగించిన,బాధితులు రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్అబ్దుల్ ఖాదర్ ని,లేదా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నాంపల్లి యాదవ్ ని సంప్రదించాలని తెలిపారు. మానవ సేవ సంస్థ ఆధ్వర్యంలో పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేయని అధికారుల పై చర్యలు తీసుకునే విధంగా చూసి,బాధితులకు న్యాయం జరిగేంత వరకు రాష్ట్ర మానవ సేవ సంస్థ చేదోడు వాదోడుగా అండగా ఉంటుందని,ఇట్టి విషయాన్ని రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు53

# హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టిఐ రాష్ట్ర కన్వీనర్ గా తీగల రాజేష్ నియామకం

**-నియామక పత్రం అందజేసిన టిపిపిసి సెల్ వైస్ చైర్మన్ శేఖర్ రావు**



**వర్ధన్నపేట ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) లీగల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టీఐ డిపార్ట్ మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా హైకోర్టు న్యాయవాది తీగల రాజేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా టిపిపిసి లీగల్ సెల్ వైస్ చైర్మెన్ నిమ్మాని శేఖర్ రావు, రాజేశ్ నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ నాయకులు మన్నె బాబురావు,న్యాయవాదులు గడ్డం విష్ణు, ప్రియాంక తో పాటు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య



**మహాముత్తారం,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య అందుతుందని మహా ముత్తారం మండల విద్యాధికారి ములుగుపల్లి పాఠశాల ఉన్నత ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి బడిబాట కార్యక్రమంలో భాగంగా ములుగుపల్లిలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడ కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో అంకితభావం అనుభవం గల ఉపాధ్యాయులచే విద్యాబోధన కొనసాగుతుందని తెలిపారు. రుచికరమైన మధ్యాహ్న భోజనం వారానికి మూడు కోడిగుడ్లు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫామ్స్ బాలబాలికలకు ప్రత్యేకమైన పరిశుభ్రమైన మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం వ్యాయామ విద్య సైన్స్ క్లబ్ ప్రయోగాల ద్వారా విద్యాబోధన జరగనుందని వివరించారు. గ్రామంలోని బడిఈడు పిల్లలందరూ కూడా ములుగుపల్లి ప్రభుత్వ పాఠశాలకి రావాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంకల గీతారెడ్డి ఉపాధ్యాయులు అనిల్ నాయక్ కామిడి సతీష్ రెడ్డి చంద్ర కళ పెనుకుల యాదగిరి సుధాకర్ రెడ్డి వెంకటేష్ సంపంగి సదయ్య అంగన్వాడి టీచర్ సమక్క ఆయా నిర్మల పాల్గొన్నారు.

## టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షులుగా శ్రీరామ్ రామచందర్



**వర్ధన్నపేట,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
ఐ జె యు అనుబంధం వరంగల్ జిల్లా అధ్యక్షులుగా వర్ధన్నపేట పట్టణానికి చెందిన శ్రీరాం రామచందర్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ జర్నలిస్టుగా శ్రీరామ రామచందర్ గత 40 సంవత్సరాలుగా నడుస్తుంది. ఈ సి మెంబర్గా మంచోజు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్ట్ మిత్రులు శాలువాత సత్కరించి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు...

## గణపురం లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలి



**గణపురం,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
గణపురం మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అన్నం జగ్గారావు, ప్రధాన కార్యదర్శిగా కొవ్వూరి శ్రీనివాసరావు, కోశాధికారిగా యాసం హరిప్రసాద్, ఉపాధ్యక్షులుగా కోడగాని అనిల్, పోలు రాజేందర్, ఉప కార్యదర్శిగా కెక్కర్ల నరేష్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి లారీ ఓనర్లు శుభాకాంక్షలు తెలిపారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కొడకండ్ల ఏఎంసి చైర్మెన్ నల్ల ఆండాలు

**దేవరుప్పుల ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి): -**
దేవరుప్పుల మండలం రాంబోజీ గూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల ఆండాలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు చదివినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యాన్ని దళారులకు అన్ని మోసపోవద్దని సూచించారు. కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకట్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్లి సోంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకుడు పరిధుల భాస్కర గౌడ్, మేడ కొండయ్య, అనుగుల శ్రీను, గౌని యదగిరి, మల్కాపురం జ్యోతి, పుప్పాల మంజుల, అనుగుల సంధ్య, మొల్గురి భాస్కర్, గూడ సంజీవ, గూడ మోహన్ రెడ్డి, చెంచు మల్లారెడ్డి, గౌని శ్రీను, సింగిరెడ్డీ యాదిరెడ్డి, పెండ్లి దామోదర్, మేడ బాబు, గుర్రం అశోక్, గౌని శ్రీను, నాకిరెడ్డి కృష్ణ, పాపయ్య, పెండ్లి దామోదర్, ప్రభాకర్, శ్రీను,



మల్కాపురం వెంకన్న, మల్కాపురం రాము, బుక్య బుచ్చు, బుక్య కుమార్, గణేష్, భరత్ గౌడ్, మహిళా సంఘం సభ్యులు సుజాత, సమతా, యకలక్ష్మి, మౌనిక, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియోలపై చింతిస్తున్నాం ...!

**-ప్రెస్ క్లబ్ బయ్యారం**

**బయ్యారం,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో గత మూడు,నాలుగు రోజుల నుండి కొంతమంది పని కట్టుకొని ఇసుక మాఫియా మాటున, దొంగ చాటుగా ప్రెస్ క్లబ్ కు వచ్చి మాట్లాడుదామని నటిస్తూ మా మాటలను,మా వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తూ, వారి పనికి తోడ్పాటు విషయములో వారికి అనుకూలంగా మాట్లాడుతున్నట్లు నటిస్తూ, మాటల్లోకి దింపి విలేకరుల మాటలను రికార్డు చేసి వారి మాటలకు కల్పితాలు జోడించి కొంత మంది వ్యక్తులు సోషల్ మీడియాలో ఆడియో లు వైరల్ చెయ్యడం మా దృష్టికి వచ్చింది. ఈ పరిణామాలపై




గురువారం బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. జరిగిన పరిణామాలపై సమీక్షించు కొని ఆడియోలో వచ్చిన మాటలకు వేరే చోట జరిగిన మా మాటలను జోడించి కల్పితాలుగా మారుస్తూ అధికారుల, వ్యక్తుల,కులా లపై ఆరోపణలు చేసినట్లు మా దృష్టికి వచ్చింది. ఈ పరిణామాలపై చింతిస్తూ,ఈ ఆడియో వైరల్ విషయంలో ఇబ్బంది పడ్డ అధికారులను అపాలాజి కోరుతూ,మరోసారి ఇలాంటి సంఘటన మళ్ళీ పునారావృతం కాకుండా చూసుకుంటామని బయ్యా రం ప్రెస్ క్లబ్ ఒక ప్రకటనలో తెలిపింది. మండలంలో శాంతి భద్రతల విషయంలో పోలీసు అధికారుల ప్రతిష్ట కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ సమీక్షలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు

**మా బడిలో చేరండి..మీ భవిష్యత్తుకు మాది భరోసా**

**బడిబాటలో జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం**



**గణపురంఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు సకల సౌకర్యాలు ఉంటాయని గణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న ప్రచారం చేపట్టారు. మా బడిలో చేరండి..మీ భవిష్యత్తుకు మాదీ భరోసా.. అని హామీ ఇస్తూ ప్రధానోపాధ్యాయుడు దేసు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వచ్చే విద్యాసంవత్సరంలో అడ్మిషన్ల కోసం ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం గణపురం ఎంపీపీఎస్ పాఠశాలను ఉపాధ్యాయుల బృందం సందర్శించి, ఐదవ తరగతి విద్యార్థులకు డ్రాయింగ్ మెటీరియల్స్, బిస్కట్ ప్యాకెట్లు, కరపత్రాలు అందేసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని పిల్లలకు వివరించారు. ఇంగ్లిష్ మీడియం కోసం ప్రైవేటు పాఠశాలకు వెళితే తల్లిదండ్రులు ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తుందని, అనవసరంగా ప్రైవేటు పాఠశాలల్లో చేరి డబ్బు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా ఇంగ్లీషు మీడియంలో డిజిటల్ బోధన చేస్తున్నామని, ఆరవ తరగతి కోసం మా పాఠశాలలో అడ్మిషన్ పొందాలని పిల్లలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాఖ్, దేవేందర్, సదానందం, పీడి సరిత, డీఎం వెంకట్ పాల్గొన్నారు.

## అగ్నివీర్ ఆన్లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష దరఖాస్తు గడువు పొడగింపు

**-జిల్లా ఉపాధి కల్పన అధికారి పి. సాహితి**

**జనగామ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ , 10 (ప్రజాజ్యోతి):**
భారత సైన్యంలో అన్ని కేటగిరీలలో జూనియర్ కమిషన్ ఆఫీసర్లు, ఇతర హోదాల నియామకం కోసం వెలువరించిన ఆన్లైన్ కామన్ ఎంట్రెన్స్ పరీక్షకు దరఖాస్తు గడువు మార్చి 12వ తేదీ నుండి ఏప్రిల్ 25వ తేదీ వరకు పెంచినందున అర్హత ఆసక్తిగల నిరుద్యోగ యువకులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో ఆన్లైన్లో నమోదు చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి పి. సాహితి గురువారం కోరారు.

## రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులపై అవగాహన




**వాజేడు, ఏప్రిల్ , 10 (ప్రజాజ్యోతి):**
జై బాపు... జై భీం... జై సంవీధన్ కార్యక్రమంలో భాగంగా వాజేడు మండలంలోగల కొంగాల గ్రామంలోని ప్రజలకు రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలకు కల్పించిన ప్రాథమిక హక్కుల గురించి గురువారం అవగాహన కల్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా నియమితులైన కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ ప్రాథమిక హక్కులకు భిన్నంగా ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ప్రజలంతా సంఘటితమై పోరాటం చేసి హక్కులను కాపాడుకోవాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ బాబు, ఖాజవాలి, జగన్ బాబు, తల్లడి ఆదినారాయణ, బోదెబోయిన క్రిష్ణ, ఎట్టి పాపారావు, సంజీవ, చింత కార్తీక్, ముప్పిరి సతీష్, తల్లడి నానబాబు, పాల్గొన్నారు.

## ఏకశిల ప్రైమ్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**దామెర, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా దామెర మండలంలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో యూకేజి విద్యార్థుల "గ్రాడ్యుయేషన్ డే " ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ శ్రీ గౌరు తిరుపతి రెడ్డి విద్యార్థులను అభినందించారు. పిల్లలు యూకేజి పూర్తి చేసుకొని ఒకటవ తరగతి ప్రమోట్ అవుతున్న సందర్బంగా వివిధ వేషధారణలతో, ఆట పాటలతో, అందరిని అలరింపజేశారు. పిల్లలు వారి వారి ప్రతిభతో ఏర్పాటు చేసిన పద ప్రయోగాలు, చిత్రాలు వంటివి ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యా సంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు, చిన్నతనము నుండే విద్య పట్ల, సమాజం పట్ల, పిల్లలు మంచి అవగాహనకు వచ్చేటట్లు చేయడం ప్రదానం అన్నారు. పాల బుగ్గలతో మెరిసి పోతున్న ఈ పిల్లలు రేపటి రోజున గొప్ప స్థాయికి వస్తారని వారిని, తీర్చి దిద్దడంలో తల్లి దండ్రులు ప్రైమరీ టీచర్లు చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్ స్టాఫ్ ఇంచార్జ్ విజయ్ కుమార్ , ప్రీ ప్రైమరీ టీచర్స్ జరీనా, జోత్స్న, సుమాంజలి, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో బాలింతలకు శ్రీమంతం కార్యక్రమం



**దేవరుప్పుల ఏప్రిల్ 10, (ప్రజాజ్యోతి): -**
పోషణపక్షం సందర్భంగా దేవరుప్పుల మండలం దేవునిగుట్ట తండాలోని బాలింతలకు శ్రీమంతం కార్యక్రమాన్ని గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ చిలుకాని రజిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించి, అవసరమైన ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. స్థానిక మహిళలు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని బాలింతలను ఆశీం-ర్వదించారు. అంగన్వాడీ టీచర్ రజిత మాట్లాడుతూ.. బాలింతల ఆరోగ్యం, శిశువుల పెరుగుదలలో పోషకాహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, అందువల్ల ప్రతి తల్లి ఈ విషయంపై జాగ్రత్త వహించాలని సూచించారు.

## పాలకుర్తి తహసీల్దారుగా మోర నాగేశ్వర చారి



**పాలకుర్తి ఏప్రిల్ 10/ప్రజా జ్యోతి/**
మండల నూతన తహసిల్దారుగా మోర నాగేశ్వర చారి బాధ్యతలు స్వీకరించారు.గురువారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో స్వామిని దర్శించుకొని తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం కార్యాలయం సిబ్బందితో పరిచయ కార్యక్రమాలు నిర్వహించారు. వారితో నాయబ్ తాసిల్దార్, ఆర్ ఐ రాకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# వెన్నారం గ్రామంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
మండలంలోని వెన్నారం గ్రామంలో నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం ప్రభుత్వవిప్ డోర్నకల్ శాసనసభ్యులు జాటోట్ రామచంద్రనాయక్ ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి ఎమ్మెల్యే మండలంలోని దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పూలద ండలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలేనని, నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ తాము తక్కువ కాదనే దృక్పదంలో ఉండాలన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షలు బత్తుల శ్రీనివాస్ యాదవ్, మండలాధ్యక్షలు జగదీష్, కోఆర్డినేటర్



కాలంరవిందర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యాయులు హరికృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఖాసం శేఖర్,శెట్టి వెంకన్న,తాళ్లూరి రామయ్య, హనుమ,మాధ శ్రీను, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి రాము, అంబేద్కర్ సంఘ నాయకులు మందుల హుస్సేన్, బొలిగొండ అంజయ్య, పల్లె ఉపేందర్,కొత్తపల్లి నాగరాజు,పల్లె అంజయ్య, పల్లె ముత్తయ్య,కొత్తపల్లి కొరివీరు, బొబ్బిలి సైదులు, పల్లె కనకయ్య పల్లె ఉప్పలయ్య, అంబేద్కర్ సంఘ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా బండ్ల జాతర

**వరంగల్ సిటీ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి**
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగసాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవాలు వైభవోపేతముగా జరుగుతున్నాయి. వారం రోజుల ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయ పురోహితులు శ్రీధరాచార్యుల ఆధ్వర్యంలో పూర్ణాహుతి మరియు విశేష పూజలు నిర్వహించారు. సాయంకాలం సాంప్రదాయం ప్రకారం శ్రీరామచంద్రుడిని అలుకకు రామకృష్ణ



శాస్త్రి ఇంటికి తీసుకువెళ్లారు. అనంతరం అశ్వ వాహనంపై స్వామివారు పారువేటకు బయలుదేరి వెళ్లారు. తదనంతరము బండ్ల జాతర కార్యక్రమం ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయం చుట్టూ వాహనాలతో శ్రీరామ జయ రామ జయజయ రామ అనుకుంటూ ప్రదక్షణలు చేశారు. రాత్రి ఆలయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని రంజింపజేశాయి. కార్యక్రమంలో ఆలయ స్థల దాత వద్దిరాజు శ్యాం సుందర్ రావు కుటుంబసభ్యులు, ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిళ్ళ వెంకటరామ నరసింహ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల శ్రీధరాచార్యులు, ఆలయ ఈవో యన్ వెంకట్రావు, స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ పద్మ,మహిళా నాయకురాలు మంతిని సునీత,ఉత్సవ కమిటి సభ్యులు మరియు శ్రీరామ భజన మండలి సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



**డోర్నకల్ ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)**
డోర్నకల్ పట్టణంలోని రూ. 60లక్షల వ్యయంతో నిర్మించిన మూడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను గురువారం ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నగరాలకు వెళ్లి కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం కోసం లక్షలు ఖర్చుపెట్టే భారం ప్రజలకు తగ్గుతుందని తెలిపారు. ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేస్తారన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను నిర్మించినట్లు చెప్పారు. ప్రజలు, ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రవి రాథోడ్, డిప్యూటీ డిఎంహెచ్వో ప్రమీల, డాక్టర్ సద్విజ, మేఘన, వరుణ్, జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు సుమేరు జైన్, ఉపాధ్యక్షుడు యల్లవుల హరికృష్ణ, మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా, తాళ్లూరి హనుమ, మాద శ్రీనివాస్, ఏపూరి రమణయ్య, సుపర్వైజర్స్, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగం వల్లే,ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ

-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి.



**శాయంపేట ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి:**
అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే దేశంలో ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూది పాల బుచ్చిరెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం గురువారం మండలంలోని కొప్పుల గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలసి జై బాపు, జై భీం, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత గాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ర్యాలీ వల్ల జై బాపు, జై భీం, జై సంవిధాన్ ప్రజలలో చొచ్చుకుపోవడంతో పాటు రాజ్యాంగం, అంబేద్కర్ ను అవహేళన చేసే బీజేపీ పెద్దలకు కనువిప్పు కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ మండల నాయకులు చల్లా చక్రపాణి చిందం రవి మారపల్లి రవీందర్ శంకర్ మధుసూదన్ వైనాల కుమారస్వామి మారేపల్లి కట్టయ్య కృష్ణమూర్తి జగన్ రాజు రవీందర్ రామ్ రెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ బహుజన పోరాట యోధుడు చెప్యాల ప్రభాకర్



**భీమదేవరపల్లి ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి**

తెలంగాణ బహుజన పోరాట యోధుడు చెప్యాల ప్రభాకర్ అని మహనీయుల ఉత్సవ కమిటీ మండల చైర్మన్ కొలుగూరి రాజు అన్నారు. గురువారం మండలంలోని ముల్కనూరు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద బహుజన ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ 56వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొలుగూరి రాజు మాట్లాడుతూ మారుమూల కుగ్రామంలో పుట్టి రాజ్యాధికారం కోసం గర్జించిన నాయకుడు ప్రభాకర్ అని కొనియాడారు. ఆజన్మాంతం బహుజన వాదిగా, అంబేద్కర్ సిద్ధాంత వాదిగా మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రభాకర్ అలుపెరగని పోరాటం చేశాడని గుర్తు చేశారు. చెప్యాల ప్రభాకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షరిపోద్దీన్, మాడుగుల కొమురయ్య, చెప్యాల ప్రకాష్, రేణిగుంట్ల బిక్షపతి ,మాట్ల వెంకటస్వామి, కండె రమేష్, ఎదులాపురం తిరుపతి, కొమ్ముల రమేష్, మాడుగుల సంపత్, ప్రేమ్ రాజ్, రమేష్, పోగుల శ్రీకాంత్, అజయ్ కుమార్, గుడికందుల విజయ్ ఇల్లందుల బాబన్న, జగదీష్, తాళ్లపల్లి సురేందర్, నల్లగొండ నాగరాజు, అరుణ్ కుమార్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## దళారులకు అన్ని మోసపోవద్దు

**-కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల ఆండాలు**



**దేవరుప్పుల ఏప్రిల్ 10, (ప్రజాజ్యోతి):-**

దేవరుప్పుల మండలం రామరాజు పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల ఆండాలు గురువారం ప్రారంభించారు. మాట్లాడుతూ.. రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోల్లలో అవకతవకలు లేకుండా చూడాలని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పురుషోత్తం. కృష్ణ, నాయకులు దాసగాని తుకారం, బోయిని రాజు, బోయిని భాస్కర్, ఉప్పునూతల సురేష్, బోయిని లింగయ్య, ఉప్పునూతల అయోధ్య, బోయిన చిన్న లింగయ్య, మాదారం యాదగిరి, కొప్పుల ఉప్పలయ్య, బోయిన బాలకృష్ణ, బోయిని నరసయ్య, నంద్యాల రాఘవరెడ్డి, ఐకెపి సభ్యులు ఏపీఓ, వివో, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## దళిత బంధు మహాధర్నాను విజయవంతం చెయ్యండి

**-దళిత బందు సాధన అధ్యక్షుడు భూతం మధు**

**మహాముత్తారం,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**

ఈనెల 12న కాటారంలో జరగబోయే దళిత బంధు మహాధర్నాకు మహాముత్తారం మండల దళిత బంధు లబ్ధిదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహాముత్తారం మండల దళిత బంధు సాధన మండల అధ్యక్షులు భూతం మధు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో దళిత బందుకు లబ్దిదారులను ఎంపిక చేసి డబ్బులను ఫ్రీజ్లు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆ నిధులను వెంటనే విడుదల చేసి అంబేద్కర్ అభయ హస్తం పథకమును మంథని నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని మంథని దళితుల అభివృద్ధికి తోడ్పడాలని మంథని ఎమ్మెల్యే ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబును కోరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకన్న పసుల నరేష్ మేడిపల్లి సతీష్ వావిల్ల చంద్రయ్య పంగ సంపత్ నాగేష్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కడియం కావ్య పుట్టినరోజు వేడుక



**రఘునాథపల్లి,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**

.రఘునాతపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలోవరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు మరియు జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి లింగాల జగదీష్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ. కడియం శ్రీహరి ని విమర్శించే స్థాయి పల్లా మరియు రాజయ్యకు లేదు మీ యొక్క సవాలను కడియం స్వీకరించి మీరు చేసిన ఆరోపణ కబ్జా చేసినట్టు నిరూపిస్తే మీ ఇద్దరి ఇళ్లల్లో గులాం గిరి చేస్తానని సవాలు విసిరారు మీరు నిరూపించిన ఎడల కడియం శ్రీహరి ఇంట్లో గులాం గిరి చేయడానికి కట్టుబడి ఉండాలి.

నిన్న రాజయ్య మాట్లాడుతూ నేను నిరూపిస్తా ఫీల్డ్ మీదికి రావాలని అనడం వెనుక అనడం వెనుక నిరూపించలేనని వారే ఒప్పుకోవడం అయినది ఎందుకనగా ఇద్దరు నాయకులు ఒకేసారి ఫీల్డ్ మీదకు పోలీసులు రానివ్వరు కనుక నేను నిరూపిస్తాను హాస్యాస్పదంగా ఉంది. నీకు నిరూపించే దమ్ము ఉంటే ఫీల్డ్ మీదికి వెళ్లి అక్కడ రైతులు ప్రెస్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాను తీసుకొని వెళ్ళాలి. ఇంకో నాయకుడు పల్ల ఒక రౌడీషీటర్ను వ్యక్తిగత క్యారెక్టర్ లేని వ్యక్తి తప్పు చేసి జైలుకు వెళ్లిన వ్యక్తిని మందలించడమే కాకుండా తన జైలుకు వెళ్లడానికి కడియం కారణమని దళితులు నిన్ను బొంద పెడతారని అనడం హాస్యాస్పదం 14 సంవత్సంాలు మంత్రిగా ఉప ముఖ్యమంత్రిగా ఎంపీగా రెండుసార్లు ఎమ్మెల్సీగా ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కడియం శ్రీహరి ని అనడం సిగ్గుచేటు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మంచి పరిపాలన దక్షకుడిగా అభివృద్ధి ప్రదాతగా అవినీతి మచ్చలేని నాయకుడు నీతి నిజాయితీ గల వ్యక్తి తోటి రాజకీయ నాయకులకు ఒక ఆదర్శ నాయకుడిగా ఉన్న దళిత నాయకుడు కడియం శ్రీహరి అది గుర్తించి ప్రజలు వరంగల్ పార్లమెంట్ లో రెండు లక్షల 30 వేల మెజారిటీ ఇచ్చి గెలిపించారు. రాజ య్య మీలాగా మీ సొంత బావమరిది భూమి కబ్జా చేసే గుణం కడియం కు లేదు పల్లా రాజేశ్వర్ రెడ్డి మీలాగా సరే. ఎస్సీ, భూమిని లాక్కొని యూనివర్సి టీలు కట్టలేదు. దళిత నాయకుడి పైన దాడి చేయడానికి దళితులను ఉపయో గించే నీకు సిగ్గుగా లేదా ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రజల మధ్యలో మంచిగా ఉండండి. నీవు మోకాళ్ళ మీద నడిచిన ఓట్లు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరు మీ గురించి ఊర్లలో కథలుగా చెప్పుకుంట ున్నారు నీకు దమ్ముంటే స్టేషన్ ఘనపూర్ లో ఏ ఊరికి వస్తావో చెప్పు నీ అవినీతి నిరూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ , మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ , మేకల నరేందర్, మంద రమేష్, జిల్లా యూత్ అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్, కావటి భాస్కర్, తోటకూర రమేష్, బంధ కుమార్, ఎండి భాష్మియా, గొరిగి రవి, గాదె మహేందర్ రెడ్డి, మినుముల వెంకట్ రెడ్డి, కొయ్యడ ప్రభాకర్, కడారి రవి, లోనే శ్రవణ్, గడ్డమీద కిరణ్ గౌడ్, వడ్లకొండ శివప్రసాద్ యూత్ నాయకులు మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగింది.

# అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం..

**- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**దామెర, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):**

అర్హులైన ప్రతి పేద వారికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. గురువారం దామెర మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం వద్ద 21 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 21 లక్షల 2436 వేల విలువగల చెక్కులను మరియు 32 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 8 లక్షల 555 వేల విలువ గల చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుంది అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పార్టీలకు అ-తీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే గ్యాస్ సిలిండర్, ఏక కాలంలో



రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**- హౌస్ బుజుర్గ్ యూత్ అధ్యక్షుడు సయ్యద్ షరీఫ్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం ప్రతి పేదవాడికి గుర్తించి యువతి యువకులు నిరుద్యోగ వ్యవస్థ లో ఉన్నందున వారికి స్వయంగా ప్రతి పత్తితో ముందుకు ఎదిగి జీవన ఉపాధి కల్పించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తీసుకున్న నిర్ణయం పేద ప్రజలకు నిరుఉపయోగం గా ఉన్న యువతి యువకులను గుర్తించి వారి సహాయ సహకారాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేసి వారి నిరుద్యోగ రాజు యువ వికాసం ద్వారా అందించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గం లో ప్రతి ఒక్కరిని యువతి యువకులను గుర్తించి వారికి అందించేలా కృషి చేస్తారని స్వయంగా ప్రతిపత్తితో ముందుకు సాగే తీరులో ఈనెల 14 వరకు ప్రతి ఒక్కరు నిరుద్యోగ భృతి యువకులకు దరఖాస్తు చేసుకొని ఆత్మకూరు మండలం లో దరఖాస్తులను అందించి సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు నడిపిస్తున్నారని కోరుకుంటు న్నామని హౌస్ బుజుర్గ్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సయ్యద్ షరీఫ్ కోరారు.

## చౌళ్లపల్లి గ్రామంలో పోషణ పక్వాడ్..



**ఆత్మకూరు, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):**

చౌళ్లపల్లి మరియు అగ్రంపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు మరియు తల్లులకు పోషక ఆహారులు, రక్త హీనత, కంటి సమస్యలు, మానసిక ఎదుగుదల లోపాలకు గల కారణాలను మరియు వాటికి సరి దిద్దుకొనుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు సమతుల ఆహారము పై అవగాహన కల్పించారు. పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా రక్తహీనత లేకుండా అందరూ సమతుల ఆహారమును తీసుకొని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసు కోవాలని సూచించినారు. పర్కాల - బి టీమ మెడికల్ ఆఫీసర్ డా. జి. రవిందర్, సూపర్ వైజర్ శ్రీమతి నసీం గారు, బోరస్ బాబు పార్మసిస్టు కవిత, అంగన్ వాడి టీచర్లు, జమున, సుమలత, ఆయాలు, అంగన్ వాడి పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రాయరాకుల మొగిలి**



**శాయంపేట ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వం నట్టెట ముంచుతుందని బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రాయరాకల మొగిలి అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ సందర్భంగా రాష్ట్ర పార్టీ కొన్ని కార్యక్రమాలు ఇవ్వడంతో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి, జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి వీరి పిలుపు మేరకు భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండలంలోని పెద్ద కొడపాక గ్రామాన్ని బిజెపి పార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని వివరిస్తూ రైతులందరికీ రుణ మాఫీ పూర్తి స్థాయిలో చెల్లించాలని, తెలంగాణలో ఫసల్ బీమా యోజన అమలు చేయాలని, రైతు భరోసా రైతులందరికీ చెల్లించాలని, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లేషన్ పేరుతో అనేక హామీలు వాగ్దానాలు చేసిందని, ఎన్నికల ముందు కోతలు కోసిన రేవంత్ రెడ్డి ఎన్నికల తర్వాత ఎగవేతలను నమ్ముకుని కుంటి సాకులతో రైతులకు ఇచ్చిన అన్ని హామీల్లో వాగ్దానాల్లో కోతలు పెడుతూ రైతన్న గోస పెడుతుందని మండిపడ్డారు. గత కెసిఆర్ ప్రభుత్వం రైతంగానే మోసం చేసినట్టే నేడు అంతకంటే దారుణంగా కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకుంటే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మందికి కూడా రుణమాఫీ చేయలేదని 70 శాతం మందికి కొట్టారని మండిపడ్డారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఎంత మంది రైతులకు రుణ మాఫీ జరిగిందో తెలియజేయాలని అన్నారు. బిజెపి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యంతో నరేంద్రమోదీ ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో అనేక సంస్కరణలను తీసుకువచ్చింది అన్నారు. సోలార్ మోటర్ల కోసం ప్రధానమంత్రి కుసుమ్ పథకం జాతీయ వ్యవసాయ ఈ మార్కెట్లు కిసాన్ రైలు, పశుగణాభివృద్ధి రంగంలో సంస్కరణలు. వ్యవసాయ గోడౌన్లు, రైతులకు ఋణాలు, కోఆపరేటివ్ సొసైటీలు. మరీ ముఖ్యంగా వ్యవసాయ చట్టాల ప్రాధాన్యతను, కనీస మద్దతు ధరల పెరుగుదలను గురించి ప్రజలకు వివరించారు. దళిత మోర్చా మండల అధ్యక్షులు మంద సురేష్ భూత అధ్యక్షులు మధు దినేష్ వెంకటేష్ కిరణ్ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి న్నారు.

## గ్రామాల్లో ఘనంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం

**-అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ రమాదేవి**

**-పౌష్టికాహార లోపంతో ఎవరు ఉండకూడదు..!**



**కమలాపూర్ ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
పౌష్టికాహార లోపంతో ఎవరు కూడా ఉండొద్దని ప్రభుత్వ సహకారంతో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారాన్ని అంగన్వాడీల ద్వారా అందిస్తున్నామని ప్రతి ఒక్కరు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అంబాల సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు. గురువారం కమలాపూర్ మండలంలోని అంబాల, శనిగరం, గూడూర్, గోపాలపూర్, వంగపల్లి గ్రామాలలో ఘనంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో చుట్టుపక్కల ప్రాంతాలలో గర్భిణీ స్త్రీలకు, పిల్లలకి, బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. సూపర్వైజర్ రమాదేవి మండలంలోని అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి అంగన్వాడీ టీచర్ క్రమం తప్పకుండా అర్హులైన అందరికీ పౌష్టికాహారాన్ని అందించాలని ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి ప్రతి వస్తువును పంపిణీ చేయాలన్నారు. పౌష్టికాహారంతో ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని చిన్నతనంలో పౌష్టికాహార లోపంతో ఎవరైనా ఇబ్బందులు పడితే వారిని వెంటనే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. రజిత అంగన్వాడి కార్యకర్తలుపాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపీడీవో ఫణి చంద్ర,**




**శాయంపేట ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
ఈనెల 26 న భూపాలపల్లిలోని పుష్ప కన్వెన్షన్ హాల్ లో జరగబోవు జాబ్ మేళాను యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఫణి చంద్ర తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పా టు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా జిల్లా సంక్షేమ అధికారి మండల ప్రత్యేక అధికారి జే. జయంతి హాజరై పలు సూచనలు చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళాను ఎలా సద్వినియోగం చేసుకోవాలి, జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతీ యువకులు వారి విద్యార్హతలకు సంబంధించిన పత్రాల ను తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను నిరుద్యోగులకు వివరించాలని సూచించారు. ఉద్యోగ అవకాశాలను పొందేందుకు నిరుద్యోగ యువతీ యువకులకు అవగాహన కల్పించాలని తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ ప్రభావతి, సీఐ రంజిత్ రావు, ఎస్సై పరమేష్,ఎంపీ ఓ రంజిత్ కుమార్, ఏవో గంగా జమున, కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే బంగారు భవిష్యత్

**-మండల విద్యాధికారి పాశం సంజీవరెడ్డి**



**మహాముత్తారం,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బోర్ల గూడెం,నిమ్మగూడెం, కొర్లకుంట,నర్సింగాపూర్ గ్రామాల ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శి ంచారు. మండల విద్యా వ్యవస్థను నడిపించే కేంద్రం లో వివిధ ప్రత్యేకతలను చూశారు. అనంతరం కస్తూరిబా గాంధీ పాఠశాల మోడల్ స్కూల్ ను సందర్శించి డిజిటల్ విద్యాబోధనను,పాఠశాలలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అలాగే ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల సలహాలు సూచనలు స్వీకరించారు. అనంతరం మహాముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి పాశం సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని రకాలైనటువంటి వసతులు ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. విద్యార్థుల కు పాఠ్యపుస్తకాలతో పాటు, రాత పుస్తకములు, రెండు జతల దుస్తులు, రుచికరమైనటువంటి మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్యా బోధన అనుభవజ్ఞు లైనటువంటి ఉపాధ్యాయులచే విద్య బోధన జరుగుతుందని అన్నారు. మహాముత్తారం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లావద్యా ప్రకాష్ మాట్లాడుతూ మండలంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాలలో విద్యాబోధన జరుగుతోందని, తల్లితండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే అన్ని రకాలైనటువంటి విద్యాపరమైన సర్వతోముఖాభివృద్ధి జరుగు తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కాబట్టి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చాలని, చేర్పించాలని సూచిం చారు. వివిధ ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యులు రాజశేఖర్రావు, పాపయ్య, కృష్ణమోహన్,శ్రీలేఖ, రవీందర్, రాంసింగ్, దేవసింగ్, మంజుల, మౌనిక, రఘుపతి రెడ్డి, జయ మధుకర్ రావు, ఫిజికల్ డైరెక్టర్ జ్యోతితో పాటు స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు సంతోషమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-గత పాలనకు భిన్నంగా పనిచేస్తున్నాం..**

**-సన్నాళ్లకు బోనస్ తో రైతుల సంతోషం**

**-అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి**

**-వెను వెంటనే కాంటాలు వేయాలి**

**- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రు నాయక్**

**మరిపెడ,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
రైతుల కళ్లల్లో సంతోషం,వారి జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ లక్ష్యమని,అందుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తోందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. గురువారం ఆయన మరిపెడ మండలంలోని తండ ధర్మారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షిరిడి సాయిబాబా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడి ధాన్యాన్ని నిల్వ ఉంచి రైతులను అరిగోస పెట్టిందని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ధాన్యాన్ని వెను వెంటనే కాంటాలు వేయటం జరుగుతుందన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా సన్నాలకు బోనస్ కూడా వేస్తున్నామన్నారు. రైతులు ప్రభుత్వం సూచించిన 17 శాతం తేమ ఉండేలా, తాలు లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలని,కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు వెను వెంటనే రైతుల వివరాలు ఆన్ లైన్ చేసి వారి ఖాతాల్లో నగదు త్వరగా పడేలా చూడాలన్నారు. రైతులు తమ ఫోన్ నెంబర్లు ఆధార్ కార్డు నెంబర్తో అనుసంధానం చేసుకున్న తర్వాతే కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమనటానికి తమ పని తీరే నిదర్శనమన్నారు. రైతుల బాగు కోసం అహర్నిషలు పాటు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపర్చాలని, కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొనుగోలు కేంద్రం నిర్వాహకురాలు,వివో అధ్యక్షురాలు బానోతు బుజ్జి,ట్యాప్ ఆపరేటర్ చిన్న, నవీన్ బుక్ కీపర్,తహసిల్దార్ డి సైదులు,ఏవో వీరా సింగ్,ఏపీఎం రాములు,ఆర్ఐ శరత్ చంద్ర,మరిపెడ పిఎసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలకిషన్ ,మాజీ సర్పంచి వెంకన్న, ఐకెపి నిర్వాహకులు బానోతు బుజ్జి, చెన్న,బానోత్ విలేందర్ ,గుగులోతు రాంజీ,ప్రకాష ,మంగ్య,నరేష్ తదితరులు పాల్గొ న్నారు. త దిత రు లు పాల్గొన్నారు.



## కుట్టు శిక్షణా తరగతులు ప్రారంభం




**సంగెం,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**
జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శాంతి మండల సమాఖ్యలో కాకతీయ మెగా టెక్స్టైల్ కంపెనీలో భూములు కోల్పోయిన కుటుంబ సభ్యులకు రెండవ బ్యాచ్ కుట్టి శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా యాంగ్ వన్ హెచ్ ఆర్ మేనేజర్ సుచిత్ర మాటాడుతూ..యంగ్ వన్ కంపెనీకి రానున్న రెండు మూడు నెలల్లో పెద్ద మొత్తంలో రిక్రూట్మెంట్ ఉంటుందని తెలిపారు,కావున కుట్టు శిక్షణకు వచ్చిన అభ్యర్థులందరూ కూడా చక్కగా కుట్టు శిక్షణను నేర్చుకోవాలని తెలియజేశారు. అదే విధంగా కంపెనీలో కల్పించే వసతుల గురించి కూడా వివరించడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళ అభ్యర్థులందరూ ఎవరు కూడా అధైర్యపడవద్దని,నైపుణ్యమున్న అందర్నీ కూడా రానున్న రోజుల్లో కంపెనీ నియమించుకుంటుందని తెలిపారు. శాంతి మండల సమైక్య అధ్యక్షురాలు కర్నే కళ్యాణి ఏపీఎం దుంపేటి. కిషన్,ట్రైనర్ హేమలత,రాధిక,సీసీలు బొజ్జ సురేష్ కుమారస్వామి రాజయ్య కృష్ణమూర్తి మండ కృష్ణ సుజాత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన "సన్నబియ్యం"తో భోజనం చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**- పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**

**- మేళాతాళాలతో ఘనంగా ఆహ్వానించిన గ్రామస్తులు...**



**బయ్యారం ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం రామచంద్రపురం గ్రామపంచాయతీ కొత్త తండా గ్రామస్తులు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ని మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన "సన్న బియ్యం"తో లబ్ధిదారులు గుగులోత్ లలిత శ్రీను దంపతుల ఇంట్లో గురువారం మధ్యాహ్నం 1:00 గంటలకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి , ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు , మహబూబాబాద్ జిల్లా ఆర్డీవో , బయ్యారం ఎమ్మార్వో , గార్ల బయ్యారం సిఐ , బయ్యారం ఎంపీడీఓ భోజనం చేశారు. అనంతరం ఆ గ్రామంలోని వివిధ భూ సమస్యల గురించి ఆరా తీసుకొని వెంటనే సమస్యలన్నిటిని పరిష్కరించాలని ఆర్డీవో కి ఎంఆర్ఓ కి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామ నాయకుడు ఇస్లావత్ బిచ్చ కుమారుడు ఇస్లావత్ మంగీలాల్ గత కొన్ని రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య చేసుకున్న విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్యే కి తెలియజేయడంతో వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఇల్లందు శాసనసభ్యులు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా "ఇరవై లక్షల రెండు వేల మూడు వందల ఇరవై" రూపాయలు విలువగల 20 కల్యాణ లక్ష్మి చెక్కులను మరియు "ఇరవై ఆరు లక్షల ఇరవై రెండు వేల ఐదు వందలు" రూపాయలు విలువగల 82 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమంను దృష్టిలో పెట్టుకొని ప్రతి పేదవాడి కి అండగా ఆసరాగా నిలుస్తుందని, ప్రతి ఇంటి ఆడబిడ్డను తమ ఆడబిడ్డగా రాష్ట్ర ప్రభుత్వం భావించి కళ్యాణ లక్ష్మి చెక్కుల, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించడం జరిగిందని వారు అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు ప్రభుత్వ అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నారని చేస్తుందని తెలియజేశారు. అలాగే మూడు రోజుల క్రితం నామాలపాడులో హరిప్రియ ఆమె రాజకీయ మనుగడ కోసం నాపై మన ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణ చేస్తుందని, గత ప్రభుత్వంలో నామాలపాడులో ఆమె ఒక్క ఇల్లు కూడా ఇచ్చిన దాఖలాలు లేవని, ఆమె గత ఐదేళ్ల పరిపాలనలో నామాలపాడు గ్రామానికి ఎన్నిసార్లు వచ్చారని, ఎంత అభివృద్ధి చేశారో ఆత్మ విమర్శ చేసుకోవాలని విమర్శించారు, మన ప్రభుత్వం మంచి ఉద్దేశంతో నామాలుపాడు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేసి అక్కడున్న నిరుపేదలందరికీ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం. నామలపాడులో కొంత సాంకేతిక లోపంతో చిన్న చిన్న పొరపాట్లు జరిగిన మాట వాస్తవమే అవి కూడా అతి త్వరలో అధికారులు పరిష్కరిస్తారు. ఇంతలోనే కావాలనే ఆమె అక్కడికి వచ్చి ఆదివాసులను మోసం చేశానని రకరకాల ఆరోపణలు నా పై చేస్తుంది అలాంటి విమర్శలను మనం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, ఇల్లందు యువజన అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల రాకేష్, రాసమళ్ళ నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, బోడ రమేష్, మాజీ ఎంపీటీసీ భూక్య లక్ష్మి గణేష్, గుగులోత్ మంగీలాల్, బానోత్ మోహన్ జీ, తొట్టి కృష్ణ, సుధాకర్, నాగరాజు, చెరుకుపల్లి రవి, ధారా రఘుపతి, మాజీ సర్పంచ్ పోలబోయిన వెంకటేశ్వర్లు, అశోక్,రఘు కొత్త తండా గ్రామ పెద్దలు, అచ్చమ్మ, మాలోతు వాచ్య, కోటియా, రమేష్, సురేష్, భాస్కర్, శీను, వెంకన్న, సుమన్, భూపాల్, యువకులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## సీతారామా ప్రాజెక్టు రీడిజైన్ అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ చేపట్టాలి"

**ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా త్రాగు,సాగు నీళ్ళు ఇవ్వాలి**

**ఇల్లందు నియోజక వర్గ శాసన సభ్యులు కోరం కనకయ్యకు తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో అఖిల పక్ష నేతల వినతి.**



**గార్ల,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**

సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రీడిజైన్ లో జరిగిన అవినీతి, అక్రమాల పై న్యాయ విచారణ చేపట్టాలని, ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు సీతారామా లిఫ్ట్ ఇరిగషన్ ప్రాజెక్టు ద్వారా త్రాగు, సాగు నీళ్ళు ఇవ్వాలని గార్ల మండల అఖిల పక్ష నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గార్ల మండల కో అపరేటివ్ సొసైటీ కార్యాలయంలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆద్వర్యంలో అఖిల పక్ష నేతలు ఇల్లందు నియోజక వర్గ శాసన సభ్యులు కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా అఖిల పక్ష నేతలు మాట్లాడుతూ పిబ్రవరి 16, 2016న తెలంగాణ తొలి ముఖ్య మంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు టేకులపల్లి మండలం రోళ్ళపాడు వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ. 7,926.147 కోట్ల రూపాయల వ్యయంతో శంకుస్థాపాన చేశారన్నారు. ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్ధేశ్యం ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజక వర్గాల లోని 24 మండలాల ప్రజలకు త్రాగు, సాగు నీళ్ళు అందించడమేనని వారన్నారు. 2018 లో ఈ ప్రాజెక్ట్ ను రీడిజైన్ చేస్తూ ప్రాజెక్ట్ వ్యయం 13,243.50 కోట్ల రూపాయలకు పెంచుతూ నాగార్జున సాగర్ ఆయకట్టుగా వున్న పాలేరు, ఖమ్మం, వైరా, వేంసూరు, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు ఈ ప్రాజెక్ట్ నీళ్ళను మళ్లిస్తూ, రోళ్ళ పాడును రద్దు చేసి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాల ప్రజలకు నీళ్ళు రాకుండా కుట్రలు చేశారన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఈ తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడం సరైంది కాదన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నీళ్లలో ఇల్లందు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజక వర్గాల వాటా ఎంతో తేల్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, పాలేరు నియోజకవర్గాల త్రాగు, సాగునీరు కోసం ప్రారంభించిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అలైన్మెంట్ మార్చి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాలకు చుక్క నీరు ఇవ్వకుండా సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు అధికార దుర్వినియోగానికి, అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సీతారామ ప్రాజెక్ట్ 2016 ప్రతిపాదిత నమూనా (%ఞూ=%)ను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. సాగు త్రాగునీరు లేక ఇల్లందు ఏజెన్సీ ప్రాంత ప్రజలు, మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని, ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ఇక్కడ కాదని నాగార్జునసాగర్ ఆయకట్టుగా ఉన్న పాలేరు, ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు నీళ్లను తరలించడం, స్తిరికరించడం లేదా రెండో పంటకు నీళ్లను తరలించుకపోవడం కుట్రపూరిత చర్య అభివర్ణించారు. 2016లో కేసీఆర్ శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టుకు ఆ తర్వాత నిర్మాణం చేపట్టిన సీతారామ ప్రాజెక్టుకు ఏ మాత్రం పొంతన లేదని తెలిపారు. కెసిఆర్ శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు/సీతారామ ప్రాజెక్టును రద్దుచేసి ఇల్లందు నియోజకవర్గానికి తీరని అన్యాయం చేశారని వారన్నారు. సీతారామ ప్రాజెక్టు రీడిజైన్ లో భారీ అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని, మొదట ప్రతిపాదించిన సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత నమూనాకు పూర్తి విరుద్ధంగా రీడిజైన్ చేసి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ లో జరిగిన అవినీతి అక్రమాలకు సంబంధించి పూర్తి బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి నిజానిజాలు నెగ్గ తేల్చి ఇల్లందు మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గం సాగు, తాగునీరు అందించాలని అఖిల పక్ష నేతలు తమ వినతి పత్రంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయాలన్నింటిపై తగు న్యాయ విచారణ చేపట్టేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని ఇల్లందు నియోజక వర్గ శాసన సభ్యులు కోరం కనకయ్యను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ రావు, బిఆర్ఎస్ గార్ల మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి గూగులోత్ సక్రు, సిపిఎం నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, నాగేంద్ర పవన్ కుమార్, టీజేఎస్ రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, పి. బిక్షపతి, టిడిపి నాయకులు రంగరాజు శివాజీ, మాళోత్ మాన్యా నాయక్, ఎం ఆర్ పి ఎస్ గార్ల మండల అధ్యక్షులు దూడపంగు శ్రీనివాస రావు, నాయకులు డి కిషన్, జిల్లా నాయకులు మాళోత్ శాంతి కుమార్ జిల్లా కార్యదర్శి మాగం లోకేష్, నాయకులు బొడ్డు నరసింహ రావు దేశపాక మురళీ, డి.సక్రు , ఎన్.సారయ్య పాల్గొన్నారు.

## తెలంగాణలో 3 కొత్త షోరూమ్ లతో ఒబెన్ ఎలక్ట్రిక్ గ్రాండ్ ఎంట్రీ

**- వరంగల్‌లో 1, హైదరాబాద్‌లో 2 కొత్త షోరూమ్ లతో ఒబెన్ ఎలక్ట్రిక్ తన వేగవంతమైన పాన్-ఇండియా విస్తరణను కొనసాగిస్తోంది**

**- ప్రత్యేక లాంచ్ ఆఫర్లో భాగంగా, ఒబెన్ ఎలక్ట్రిక్ తమ ఒబెన్ రోర్ ఈ జెడ్ తో కొత్తగా ప్రారంభించిన ప్రతి షోరూమ్ లో మొదటి 30 మంది కస్టమర్లకు ఉచిత గోల్డ్ కాయిన్ను అందిస్తోంది**




**వరంగల్ సిటీ,ఏప్రిల్ , 10(ప్రజాజ్యోతి):**

భారతదేశపు స్వదేశీ మరియు ఆర్ అండ్ డి నడిచే ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీదారు ఒబెన్ ఎలక్ట్రిక్, 3 కొత్త షోరూమ్ లను ప్రారంభించడంతో తెలంగాణలోకి గణనీయమైన ప్రవేశం చేసింది. హైదరాబాద్ (సికింద్రాబాద్ మరియు కొండపూర్) లో 2 మరియు వరంగల్‌లో ఒకటి, ఒక్కొక్కటి ప్రత్యేకమైన ఒబెన్ కేర్ సర్వీస్ సెంటర్లను కలిగి ఉన్నాయి. ఈ విస్తరణ దక్షిణ భారతదేశంలో బ్రాండ్ యొక్క పెరుగుతున్న ఉనికిని బలోపేతం చేస్తుంది. మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎలక్ట్రిక్ మొబిలిటీ మార్కెట్ యొక్క గుండెలో ఒబెన్ను ఉంచుతుంది. ఆరంభ జ్ఞాపకార్థం, ఒబెన్ ఎలక్ట్రిక్ ప్రారంభ స్వీకర్తల కోసం ప్రత్యేకమైన ఆఫర్ను విడుదల చేసింది. కొత్తగా ప్రారంభించిన ప్రతి షోరూమ్లో ఒబెన్ రోర్ ఈజెడ్ ను కొనుగోలు చేసే మొదటి 30 మంది వినియోగదారులకు కాంప్లిమెంటరీ బంగారు కాయిన్ ను అందిస్తుంది. ఒబెన్ యొక్క అధిక-పనితీరు గల ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లకు పెరుగుతున్న డిమాండ్ మరియు బలమైన అమ్మకాల తర్వాత సేవ ద్వారా నడిచే ఈ విస్తరణ బ్రాండ్ యొక్క దేశవ్యాప్త వృద్ధిలో మరో కీలక మైలురాయిని సూచిస్తుంది. వినియోగదారులు మరియు డీలర్ భాగస్వాముల నుండి పెరుగుతున్న ఆసక్తి మద్దతుతో, ఒబెన్ ఎలక్ట్రిక్ ప్రతి నెలా 8-10 కొత్త షోరూమ్లను ప్రారంభిస్తోంది మరియు 26 ఆర్థిక సంవత్సరం నాటికి 100కి పైగా షోరూమ్లు మరియు సర్వీస్ సెంటర్లతో 50కి పైగా భారతీయ నగరాల్లో ఉనికిని స్థాపించే మార్గంలో ఉంది. తెలంగాణ విస్తరణపై వ్యాఖ్యానిస్తూ, ఒబెన్ ఎలక్ట్రిక్ వ్యవస్థాపకురాలు మరియు సిఈఓ మధుమితా అగర్వాల్ మాట్లాడుతూ, ఒబెన్ ఎలక్ట్రిక్ యొక్క పాన్-ఇండియా వృద్ధి ప్రయాణంలో తెలంగాణ కొత్త మరియు ఆశాజనకమైన మార్కెట్ను సూచిస్తుంది. మా అధిక-పనితీరు, మేక్-ఇన్-ఇండియా ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్ల ద్వారా, అమ్మకాల తర్వాత బలమైన మద్దతుతో, ఎలక్ట్రిక్ మొబిలిటీని రాష్ట్రవ్యాప్తంగా రైడర్లకు మరింత అందుబాటులో మరియు నమ్మదగి నదిగా మార్చాలని మేము



లక్ష్యంగా పెట్టుకున్నాము అని అన్నారు. ఇటీవల పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్ మరియు తెలంగాణ అంతటా 15 షోరూమ్ లు మరియు సర్వీస్ సెంటర్లను ప్రారంభి ంచిన ఒబెన్ ఎలక్ట్రిక్, తన రిటైల్ పాదముద్రను డిసెంబర్ 2024లో 11 షోరూమ్ ల నుండి ఏప్రిల్ 2025లో భారతదేశం అంతటా 35కి పెంచింది. ఈ స్కేల్-అప్ సంస్థ యొక్క విజయవంతమైన సిరీస్ ఎ నిధుల సేకరణను అనుసరిస్తుంది మరియు దేశవ్యాప్తంగా ఈవి స్వీకరణను నడిపించాలనే దాని దృష్టిని బలపరుస్తుంది. భారతదేశంలోని ఏకైక నిలువుగా ఇంటిగ్రేటెడ్ చేయబడిన ఈవీ మోటార్ సైకిల్ బ్రాండ్‌గా, ఒబెన్ ఎలక్ట్రిక్ ఎల్ ఎఫ్ పీ బ్యాటరీలు, హోమ్ ఫాస్ట్ ఛార్జర్లు మరియు వెహికల్ కంట్రోల్ యూనిట్లతో సహా అన్ని ప్రధాన భాగాలను డిజైన్ చేసి, తయారు చేస్తుంది. ఇది నిజమైన 'మేక్ ఇన్ ఇండియా' కంపెనీగా మారుతుంది మరియు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. దీని తాజా మోడల్, ఒబెన్ రోర్ ఈ జెడ్, పట్టణ ప్రయాణంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. రూ. 89,999 నుండి ప్రారంభమయ్యే ధరలతో, హై-పెర్ఫార్మెన్స్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ ఐ డి సి -ఈక్వివలెంట్ రేంజ్ 175 కిమీ, 3.3 సెకన్లలో 0-40 కిమీ/గం యాక్సిలరేషన్ మరియు 95 కిమీ/గం టాప్ స్పీడ్, సాటిలేని రైడింగ్ అనుభవాన్ని అందిస్తుందని అన్నారు.

# పోచారంలో పోషణ్ పక్వాడ్...




**పరకాల ఏప్రిల్ 10**
**ప్రజా జ్యోతి:**
అంగన్వాడీ కేంద్రాలలో అందించే పోషక విలువలు గల ఆహారం గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవాలని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. పరకాల మండలం పోచారం గ్రామంలో అంగన్వాడీల ఆధ్వర్యంలోఇంటింటా పోషణ సంబరాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా ఉంటారు కాబట్టి మహిళలు రక్త హీనత కలుగకుండా పోషకవిలువలు గల ఆహారం తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు ఎక్కువగా రక్తహీనత కలిసి ఉంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. కావున ఆకుకూరలు పాలు గుడ్లు పప్పు దినుసులు ఎక్కువగా తీసుకోవాలని తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి మంజుల శాంత గ్రామ మహిళలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




# చలివేంద్రం ఏర్పాటు.



**పరకాల ఏప్రిల్ 10**
**ప్రజా జ్యోతి:**
పరకాల పట్టణ కేంద్రం లోని అంగడి బజార్ లో పూర్ణ జ్యువెలర్స్ తొమ్మిదో వార్డ్ మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరకాల శ్రీ కుంకుమేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ముఖ్య అతితి గా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు .
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల వాస్తవ్యులు తొమ్మిదో వార్డు మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి

## చలివేంద్రాన్ని ప్రారంభించిన గందె వెంకన్న

పూర్ణ జువెలర్స్ ఆధ్వర్యంలో అంగడి బజార్ కూరగాయల మార్కెట్ గల్లీలో సొంత ఖర్చులతో మండుటెండలో ఎండా కాలం పరకాల వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చే సదుద్దేశంతో చల్లటి నీటిని ప్రజలకు అందించాలని ప్రజలకు తన వంతు సేవ చెయ్యాలనే సేవా దృక్పథంతో చలివేంద్రమును ప్రారంభించడం ఆనందద
—ాయకమని మును ముందు మరెన్నో ప్రజా సేవా కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు తన వంతు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగ బండి జ్ఞానానందం , వెనిశెట్టి శ్యామ్ , పూలమాటి సదానందం నూక సురేష్ , కేశవ రెడ్డి , కానుగుల గోపి రాజు శివ రమేష్, అభిలాష్, వెంకటేశ్వర్లు , రామకృష్ణ, బాలకృష్ణ సూర్య ప్రకాష్ బిక్షపతి , సిద్దు ,పాల్గొన్నారు. 78

# కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే ప్రజలకు రక్షణ

## వంటగ్యాస్ ధరల పెంపుపై మోదీ సర్కార్ ప్రజలను మోసం చేసింది
## ఎర్రజెండా భూపోరాటాలతోనే పేదలకు భూములు
## సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు
## కమలాపూర్ లో ఘనంగా సిపిఐ మహాసభ




**కమలాపూర్ ఏప్రిల్ 10 ప్రజా జ్యోతి న్యూస్**
కమ్యూనిస్టులు బలంగా ఉంటేనే సమాజంలో ప్రజలకు రక్షణ ఉంటుందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం కమలాపూర్ లో గల కమ్యూనిటీ హాల్లో గ్రామ శాఖ సిపిఐ మహాసభ జక్కురాజు గౌడ్ అధ్యక్షత జరుగగా ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు హాజరై ప్రసంగించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు సీపీఐ ఎర్రజెండా ఎగురవేశారు మాట్లాడుతూ దేశంలో సిపిఐ ఆవిర్భావం జరిగి వందేళ్లు పూర్తి కావస్తున్నదని, ఈ వందేళ్లలో అనేక త్యాగాలు చేసిందని అన్నారు. జాతీయ స్థాయిలో భూపోరాటానికి పిలుపునిచ్చి దేశంలో భూ సంస్కరణల అమలుకు సిపిఐ కారణమైందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడింది సిపిఐ అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని పంచిందన్నారు. పేదలకు భూములు పంచింది ఎర్రజెండా తప్ప ఏ ప్రభుత్వాలు చేయలేదని అన్నారు. దేశంలో సిపిఐ, ఆర్ఎస్ఎస్ ఒక్కసారే పుట్టినా ఆర్ఎస్ఎస్ మతం పేరుతో విభజన రాజకీయాలు నెరపిందని, సిపిఐ గౌరవ ప్రథమైన రాజకీయాలు చేసిందని అన్నారు. రాజకీయాల్లో వ్యాపారులు, కార్పొరేట్ శక్తులు చేరి కలుషితం చేశారని, కాని కమ్యూనిస్టుల రాజకీయాలు పవిత్రమైనవని, అధికారం ఉన్నా, లేకపోయినా ప్రజల పక్షాన నిలబడుతారని అన్నారు. దేశంలో నక్సలైట్లను లేకుండా చ కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చెప్పడం వీధి రౌడీ వ్యాఖ్యలను తలపిస్తోందని, అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే అమిత్ షా ఆ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భూమి కోసం పోరాడే కమ్యూనిస్టుల నైనా, నక్సలైట్లను అయినా లేకుండా చేయడం ఎవరి తరం కాదన్నారు. నక్సలైట్లతో సహా కమ్యూనిస్టుల పునరేకీకరణ కోసం తాము కృషి చేస్తున్నామని, నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి వచ్చి తమతో కలిసి రావాలన్నారు. ఏడు జన్మలు ఎత్తినా మోడీ, అమిత్ షా పేదల ఉద్యమాలను అణిచివేయలేరని, కమ్యూనిస్టులను ఏమీ చేయలేరని అన్నారు. ప్రపంచంలోనే కమ్యూనిస్టులు లేని దేశం ఉండదని, ఇది నగ్న సత్యమని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలు కలుషితం అయ్యాయని, అన్ని పార్టీలు అవినీతి, కుంబకోణాలలో మునిగిపోతున్నాయని అన్నారు. పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి దేశ ప్రజలను మోసం చేసిన మోదీ సర్కార్,కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేశారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శికర్రె భిక్షపతి,రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,మండల కార్యదర్శి నకిర్త ఓదేలు,నాయకులు ధర్మల రామ్మూర్తి, నెట్టెం నారాయణ,బొజ్జం లక్ష్మి, జేరిపోతుల శిరీష,గోలి మహేందర్,మాట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

